నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1 సోమవారం 26 జూన్ 2023



బాధిత కుటుంబానికి చెక్కు అందజేత


నవతెలంగాణ - బాలానగర్

రాజాపూర్ మండలం చెన్నవెల్లి గ్రామానికి చెందిన శ్రీశైలం అనే వ్యక్తి గత కొన్ని రోజుల క్రితం విద్యుతు షాక్‌కు మృతి చెందాడు. మృతుని భార్య యాదమ్మకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఐదు లక్షల రూపాయల చెక్కును ఆదివారం అందజేసినట్లు డీసీఎంఎస్ చైర్మన్ పట్ల ప్రభాకర్ రెడ్డి, రైతుబంధు మండల అధ్యక్షులు అన్నగల్ల నరసింహులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధా వెంకట్ రామ్ రెడ్డి, ఎలక్ట్రిసిటీ ఏడీఏ తౌర్యా నాయక్, ఏఈ సుజాత, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.



రైతుబంధు కొందరికేనా ?

- పోడు భూములకు దక్కని సహాయం
- ధరణి వల్ల వివాదాస్పద భూములకు సహాయం కరువు
- మార్పులు చేర్పులకు అవకాశం లేని ధరణి
- ఆందోళనలో చిన్న సన్నకారు రైతులు
- నష్టపోయేది ఎస్సీ ,ఎస్టీ బీసీల రైతులు



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నేటి నుంచి పంట సహాయం కింద రైతుబంధు ద్వారా ఎకరాకు రూ. 5 వేల ఆర్థిక సాయం రైతుల ఖాతాల్లో వేయబోతుంది. కానీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ పథకం కొందరికి నిరాశ కల్పిస్తుంది.ధరణి విధానవల్ల రెవెన్యూ శాఖలో చిన్న సన్నకారు రైతులకు నష్టం తీవ్రంగా కలుగుతుంది. పోరంబోగు ప్రభుత్వ భూములు పోడు భూములను సాగు చేసుకుంటున్న గిరిజనులు, గిరిజనేతరులకు పట్టాలు లేకపోవడం వల్ల రైతు బంధు సహాయం ఇప్పటికి అందడం లేదు. ఇప్పటికే అనేకసార్లు ఈ విషయమై పలు పార్టీలు ప్రజా సంఘాలు ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చినా స్పందన కరువైంది. ఈసారైనా రైతుబంధు తో పాటు బీమా ప్రభుత్వ సహాయం అందాలంటే పోడు భూములు ప్రభుత్వ భూములకు పట్టాలు పంపిణీ చేయాలని రైతు సంఘాలు కోరుతున్నాయి. నేటి నుండి రైతుబంధు కింద రైతులకు ఖాతాల్లో వేస్తున్న సహాయం పై ప్రత్యేక కథనం.

నవతెలంగాణ- మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి వల్ల ఎస్సీ, ఎస్టీ ,బీసీ, మైనార్టీలు పేద రైతులు కష్టాల పాలవుతున్నారు. చిన్నచిన్న సాంకేతిక సమస్యల వల్ల జరిగిన తప్పిదాలను సరి చేయడానికి ధరణిలో అవకాశాలు లేవు. పేరు మార్చడానికి సర్వే నెంబర్లు మిస్ అయిన కొత్త నెంబర్లు తీర్చాలన్న ధరల్లో ప్రస్తుతం అవకాశాలు లేవు. మండల తహసీల్దార్ ధరణిలో ఉన్న అవకాశాలు తప్ప మరే ఇతర పనులు చేయడం లేదు. ఈనెల 24 నుంచి 30 తేదీ లోపు పోడు భూములకు పట్టాలిస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. పట్టాలు ఇస్తే వందలాది మంది గిరిజనులు గిరిజన ఇతరులు పేదలకు వంట సహాయం అందేది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 5 వేల మందికిపైగా 25వేల పోడు భూములు పట్టా ఇవ్వాల్సి ఉంది. ప్రధానంగా నల్లమల అటవీ ప్రాంతమైన పదర, అమ్రాబాద్, లింగాల బాల్మూరు, పెద్దకొత్తపల్లి, అచ్చంపేట, ఉప్పునుంతల పరిధిలో పోడు భూములు అధికంగా ఉన్నాయి. 25 సంవత్సరాలుగా పోడు భూములకు పట్టాల కోసం ఆందోళన చేస్తున్నారు.అయినా రాష్ట్ర ప్రభుత్వం ఇప్పుడు అప్పుడు అంటూ దాటవేత ధోరణి ప్రదర్శిస్తుంది. చిన్న సన్నకారు రైతులు పైగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్నారు 25వేల మంది రైతులు పట్టాల కోసం ఎదురుచూస్తున్నారు. ముఖ్యంగా ధరణి వచ్చిన తర్వాత ప్రభుత్వ భూములను పట్టా చేయడం నిలిపేశారు. దీంతో వేలాదిమంది రైతులు భూములపై హక్కులను కోల్పోయారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చే పంట సహాయం చనిపోతే బీమా యాంత్రిక సహాయం వివిధ రకాల సబ్సిడీలు సైతం రైతులు కోల్పోతున్నారు. ఏంటి తరబడి సాగు చేసుకుంటున్న భూములను రైతుల నుంచి గుంజుకుని శ్మశాన వాటికలు, రైతు వేదికలు, డంపింగ్ యార్డులు నిర్మిస్తున్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి. మహబూబ్‌నగర్ జిల్లాలో 12,500 మందికి నాగర్ ర్నూల్ జిల్లాలో 26,000 మంది వనపర్తి జిల్లాలో 12,000 మంది గద్వాల జిల్లాలో 11500 మంది నారాయణపేట జిల్లాలో 8450 మందికి పట్టాలు ఇవ్వాసింది. ధరణి విధానాన్ని తీసుకొచ్చిన తర్వాత అనేక మంది పేద రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని రైతులు తెలిపారు.ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ధరణి విధానంలో మౌలిక మార్పులు తెచ్చి బడుగు బలహీన వర్గాలకు చెందిన పేదల భూము లకు పట్టాలు ఇవ్వాలని పలు పార్టీలు ప్రజా సంఘాలు కోరుతున్నాయి.



పోడు గైరాన్ భూములకు పట్టాలిచ్చి రైతుబంధు అమలు చేయాలి



ధరణి విధానం అమలులోకి వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాలకు చెందిన భూములను సాంకేతిక కారణాల పేరుతో పట్టాలు చేయడం లేదు. నల్లమల ఏజెన్సీ ప్రాంతంలోని పోడు భూములు మిగతా జిల్లాల్లో గైరాన్ పోరం భూములకు పట్టాలు ఇవ్వడం లేదు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి పోడు భూములతో పాటు ప్రభుత్వ భూములకు పట్టాలివ్వాలి.

వర్ధం పర్వతాలు,
సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి నాగర్ కర్నూల్

వాగ్దేవి విద్యార్థి కి ఆల్ ఇండియా 9వ ర్యాంక్

నవతెలంగాణ- మహబూబ్ నగర్

తమిళనాడు రాష్ట్రంలోని తంజావూర్ లో గల శాస్త్ర డీమ్డు యూనివర్సిటీ వారు ప్రకటించిన ఫలితాలలో జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాల చెందిన అంకిత జాతీయస్థాయిలో ఆలిండియా 9 వ ర్యాంక్ సాధించడం జరిగిందని కళాశాల కరస్పాండెంట్ విజేత వెంకట్ రెడ్డి తెలిపారు. ఆదివారం కళాశాలలో వెంకట్ రెడ్డి అంకితను అభినందించారు. ఇంటర్మీడియట్ ఫలితాలలో 992 మార్కులు సాధించిన అంకిత శాస్త్ర డీమ్డు యూనివర్సిటీలో ఇంటర్మీడియట్ మార్కులను ఆధారంగా చేసుకుని యూనివర్సిటీ వారు ఐదు సంవత్సరాల ఇంటిగ్రేటెడ్ ఇంజనీరింగ్ కోర్స్ నకు విద్యార్థులకు ర్యాంకులు ప్రకటించడంలో అంకితకు తొమ్మిదవ ర్యాంకును ప్రకటించారు. ఈ సందర్భంగా అంకితను కళాశాల కరస్పాండెంట్ అభినందించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గీతా దేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇంచార్జ్ పావని, యాజమాన్య సభ్యులు రాఘవేంద్రరావు, అధ్యాపకులు పాల్గొన్నారు.

మహబూబ్ అలీకి ఘన నివాళి



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్

అల్ ఫైజ్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రానికి చెందిన రెండవ ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న సైనికుడు మహబూబ్ అలీకి ఆదివారం ఘనంగా నివాళులర్పించారు. రెండో ప్రపంచ యుద్ధంలో పాల్గొన్న మహబూబ్‌అలి, ధైర్యసాహసాలు,విజయాలను గుర్తుచేసుకున్నారు. ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షుడు జహంగీర్ బాబా మాట్లాడుతూ సైనికుడి తో పాటు కళాకారుడిగా పిల్లలకు కళలు నేర్పించినట్లు తెలిపారు. తాను నివాసముండే ప్రాంతంలో సొంతంగా మంచినీటి బావిని దాదాపు 80 ఫీట్ల లోతు స్వయంగా ఆయన చేతులతో తవ్వి మంచి నీటి సౌకర్యాన్ని కల్పించిన సామాజిక సేవకుడని కొనియాడారు. ముఖ్యమంత్రి,మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ రెండో ప్రపంచ యుద్ధ సైనికుల స్తూపం నిర్మించాలని మెయిల్ ద్వారా విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. అనంతరం సంస్థ కార్యాలయంలో విద్యార్థులకు చిత్రలేఖనం పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ సెక్రటరీ ఎండి .యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

అంత్యక్రియలుకు ఆర్థిక సాయం



నవతెలంగాణ- మిడ్జిల్

మండలంలోని వాడియాల గ్రామానికి చెందిన మైనార్టీ వికలాంగుడు చాంద్ పాషా అనారోగ్యంతో ఆదివారం మృతి చెందాడు. కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహాన్ని సందర్శించి నివాళ్ళు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధైర్య పడవద్దని అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు మనోధైర్యాన్ని కల్పించారు అనంతరం గడ్డల విజయ్ కుమార్ మృతుడి కుటుంబానికి అండగా ఉండాలని ఉద్దేశ్యంతో రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఆపదలో ఉన్న కుటుంబాలకు మానవత్వంతో ఆర్థిక సాయం చేయాలనే ఉద్దేశంతోనే ఆదుకుంటున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు నాగమ్మ, శ్యామల జనార్ధన చారి, నాయకులు బొర్రా బాలరాజు, సమద్, ఈర్షద్, గోరె, జహంగీర్, మంగలి రమేష్, తండ్రికంటి జంగయ్య,ఆనంద్, బసవరాజు, తుప్పరి జంగయ్య, గజ్జల మహేష్, గడ్డల రమేష్, సులే మల్లయ్య, తదితరులు ఉన్నారు.

పేదలకు సేవ చేసే గుణం కలిగి ఉండాలి

- వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అఖిల్



నవతెలంగాణ- మిడ్జిల్

ప్రతి ఒక్కరూ సంపాదించే దాంట్లో నుంచి కొంత సొమ్మును పేదలకు ఆర్థికంగా ఆదుకోవడానికి సేవా చేసే గుణం ప్రతి ఒక్కరికి కలిగి ఉండాలని వాసవి క్లబ్ మండల అధ్యక్షులు అఖిల్, వనిత క్లబ్ అధ్యక్షురాలు లహరి అన్నారు. ఆదివారం మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో డాన్ టు డస్క్ కార్యక్రమంలో భాగంగా మిడ్జిల్ లో వాసవి క్లబ్, వనిత క్లబ్ మిడ్జిల్ వారి ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలను వనిత క్లబ్ మండల అధ్యక్షురాలు లహరి, వాసవి క్లబ్ మండల అధ్యక్షుడు అఖిల్ ఆధ్వర్యంలో చేపట్టారు. అనంతరం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ అధ్యక్షురాలు పాలకూర్తి గాయత్రి పిలుపు మేరకు గ్రామ పంచాయతీ అవరణలో బెంచిలను ఏర్పాటు చేయడం చేశారు. గ్రామ పంచాయతీ భవనంలో జరిగిన కార్యక్రమంలో పేదలకు వంటింటి సరుకులు అందజేశారు. గ్రామ సర్పంచ్ నారాయణ్ రెడ్డి తో పాటు రైతులను, పోలీసులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పదిమంది మహిళలకు చీరల పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్తా, వాసవియన్ సిల్వర్ స్టార్ ,కోటగిరి రామకృష్ణ, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఐఐసి ఆఫీసర్, వాసవియన్ సిల్వర్ స్టార్ కెసిజియప్ గుబ్బ ఆంజనేయులు, ప్రొగ్రాం ఆఫీసర్, రిజియన్ చైర్మెన్ బాదం సంధ్యారాణి, జోన్ చైర్మన్ కండె కృష్ణ, రిజియన్ సెక్రెటరీ గుమ్మడ వెల్లి కల్పన , సభ్యులు బాలస్వామి, రవిందర్, విశ్వనాధం, రమేష్, వెంకటలచ్చుమ్మ స్వేత, శ్రీవాణి లతో పాటు వనిత క్లబ్, వాసవి క్లబ్, ఆర్యవైశ్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

పేదరికం నిర్మూలన కోసం పనిచేస్తుంది

నవతెలంగాణ -కందనూలు

నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నవ సంకల్ప సభ ఆదివారం సాయంత్రం జిల్లా పరిషత్ హై స్కూల్ గ్రౌండ్ లో నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన నవ జే పినడ్డా . మాట్లాడుతూ అమరుల త్యాగాల ఫలితం గా తెలంగాణ రాష్ట్రం వచ్చింది.కానీ వచ్చిన తెలంగాణ లో ఒక్క కేసీఆర్ కుటుంబం బాగుపడింది. నరేంద్ర మోడీ ప్రభుత్వము పేదరికం నిర్మూలన కోసం పనిచేస్తుంది. అంధకారం లో ఉన్న తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి కావాలి అంటె ఈ రాష్ట్రం లో కమలం వికసించలి.ఏ దేశం పోయిన మోడి నీ హీరో అంటూ, గ్లోబల్ లీడర్ అంటూ పొగుడు తున్నారు. కానీ కాంగ్రెస్స్ పార్టీ నాయకులు చాయి వాల అంటూ విమర్శిస్తున్నారు.భారత్ లోనే ఏ ప్రధాని పొందని మన్ననలను ప్రపంచంలో మోడీ పొందాడు. తెలంగాణలో ఒకే కుటుంబం బాగుపడింది కుటుంబ పాలన కొనసాగుతుంది. ఈకార్యక్రమంలో పార్టీ ప్రతినిధులు వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలి

- జిల్లాలో క్రీడాభివృద్ధికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ కృషి
- ముడా చైర్మన్ గంజి వెంకన్న
- కింగ్ షోటోకాన్ విద్యార్థులకు ఘన సన్మానం



నవ తెలంగాణ - మహబూబ్‌నగర్

విద్యార్థులు కరాటే మార్షల్ ఆర్ట్స్ లో రాణించాలని మహబూబ్నగర్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (ముడా) చైర్మన్ గంజి వెంకన్న అన్నారు. జిల్లా కేంద్రంలో ఆదివారం జాతీయస్థాయి కరాటే పోటీల్లో పతకాలు సాధించిన కింగ్ షోటోకాన్ క్లబ్ విద్యార్థులను ఘనంగా సన్మానం చేశారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ముడా చైర్మన్ గంజి వెంకన్న మాట్లాడతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ తో దేహదారుఢ్యం పెంపుతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. చిన్నారులు కరాటే శిక్షణ తీసుకునేలా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. జిల్లాలో క్రీడాభివృద్ధికి మంత్రి శ్రీనివాస్ గౌడ్ కృషి చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నో స్టేడియంల నిర్మాణమవుతున్నాయని తెలిపారు. మున్సిపల్ వైస్ చైర్మన్ తాటి గణేష్ మాట్లాడుతూ కింగ్ షోటోకాన్ క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో గత కొన్నేళ్ల నుంచి ఉచిత వేసవి కరాటే శిక్షణా శిబిరాలు నిర్వహిస్తుండడం అభినందనీయమని అన్నారు. కరాటే విద్యార్థులు రాష్ట్ర, జాతీయస్థాయి పోటీల్లో ప్రతిభచాటాలని కోరారు. కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ జాతీయస్థాయి కరాటే పోటీల్లో ఆయా విభాగాల్లో మహ్మద్ ఆవేజ్, ఎండి ఫర్హాన్, ఎండి సూఫియాన్, మెహ విష్ మనాల్ ప్రథమస్థానం, ఖాజాపాషా, సాయి ప్రణీత్, ఎండి. అమాన్, మేహ్విష్, మునజ్జ సదాఫ్ ద్వితీయ స్థానం, ఎండి. అవేజ్, ఎండి. అమాన్ మూడోస్థానంలో నిలిచి పతకాలు సాధించినట్లు తెలిపారు. ఈ విద్యార్థులు గాంధీ రోడ్డు స్కూల్ ఆవరణలో కరాటే శిక్షణ తీసుకుంటున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ కిషోర్, కింగ్ షోటోకాన్ కరాటే క్లబ్ ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ, వర్కింగ్ ప్రెసిడెంట్ రఫీక్ పటేల్, కార్యదర్శి అబ్దుల్ జకీ, వైస్ చైర్మన్ చెన్న వీరయ్య, కరాటే మాస్టర్ కేశవ్ గౌడ్, బ్లాక్ బెల్ట్ విద్యార్థులు ఆర్ష జమీల్, మహేష్ పాల్గొన్నారు.

పౌల్ట్రీ దుర్వాసనను నివారించాలని కంచిరావుపల్లి గ్రామస్తుల రాస్తారోకో



నవతెలంగాణ- పెబ్బేరు

పెబ్బేరు మండల పరిధిలోని కంచిరావుపల్లి గ్రామానికి సమీపంలో గల స్నేహ పౌల్ట్రీ ఫామ్ నుండి వస్తున్న దుర్వాసనను నివారించాలంటే ఆదివారం గ్రామస్తులు రోడ్డుపై బైఠాయించి రాస్తారోకో చేశారు. సమస్య పరిష్కరించాలని గ్రామ పంచాయితీ సెక్రటరీ.ఎంపిడిఓ.జిల్లా కలెక్టర్.రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కి పిర్యాదులు చేసిన వారి నుండి ఎలాంటి స్పందన రాలేదు. కాగా గ్రామ పంచాయితీ పాలకవర్గం.సర్పంచ్ ఈ సమస్య పై గ్రామసభ ఏర్పాటు చేయమని గ్రామస్థులు కోరగా (మాకు సంబంధం లేదు)అని దాటవేసే దోరణిలో సమాధానం రావడంతో ఆగ్రహంతో గ్రామస్తులు.రోడ్డుపై గంటకు పైగా బైఠాయించడం జరిగింది. రాస్తారోకో స్థలానికి చేరుకుని పెబ్బేరు ఎస్‌ఐ జగదీశ్వర్ రెడ్డి ప్రయాణికులకు,శాంతి భద్రతలకు.ఇబ్బందులు. ఎదురవుతాయని చెప్పగా ధర్నా విరమించారు. రాబోవు రోజుల్లో ఈ వాసన వల్ల గ్రామస్తులు ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది.కావున ఈ సమస్యను పరిష్కరించకపోతే భవిష్యత్ లో ఆందోళనలు ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరించారు. ఈ ధర్నాలో గ్రామపెద్దలు, మహిళలు. యువకులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

ఇద్దరు డాక్టర్లు.. ముగ్గురు పేషెంట్లు

- 30 పడకల ఆసుపత్రిలో వైనం
- ప్రైవేట్ ఆర్ఎంపి దవాఖానాలో రోగులు కిటకిట



నవతెలంగాణ- బాలానగర్

బాలానగర్ మండల కేంద్రంలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తే మండల పరిధిలోని ఉమ్మడి బాలానగర్ మండలం 31 గ్రామపంచాయతీలకు 116 గిరిజన తండాల ప్రజలకు సౌకర్యం కలుగు తుందని ఆసుపత్రిని నిర్మించే ఏర్పాటు చేశారు .అయితే.18 -1-2022 సంవత్సరంలో వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు 30 పడకలను ఆసుపత్రిని ప్రారంభించారు. శనివారం ప్రభుత్వ ఆసుపత్రిని నవ తెలంగాణ పరిశీలించగా ఆయుష్ డాక్టర్ రవితేజ ఒక్కరే విధులను ఉన్నారు. మరొక డాక్టర్ పి హెచ్ సి సృజన మహబూబ్నగర్ డిప్టేషన్ వెళ్ళినట్లు తెలిసింది బాలానగర్ మండల పరిధిలోని బాలానగర్,చిన్నరేవెల్లి, పెద్ద రేవెల్లి, గుండెడు, ఈద్గానిపల్లిలో సబ్ సెంటర్లు నడుస్తున్నాయని ఆయుష్ డాక్టర్ తెలిపారు. 30 పడకల ఆసుపత్రిలో కేవలం ముగ్గురే పేషెంట్లు ఉన్నారు .సిబ్బంది లేరు అన్ని రూములకు తాళాలు వేసి ఉన్నారు. ఇదేమిటి అని ప్రశ్నించగా సిబ్బంది కొరత అని సమాధానం ఇచ్చారు..



బాలానగర్లో ఆర్ఎంపీ డాక్టర్‌దే హవా.

అత్యవసర కేసులు వస్తే మహబూబ్నగర్ .హైదరాబాదుకు పంపుతుంటారుబాలానగర్ మండల కేంద్రంలో దాదాపు ప్రథమ చికిత్స కేంద్రాలు పదికి పైగా ఉన్నాయి ఒక్కొక్క ప్రథమ చికిత్స కేంద్రంలో గ్లూకోస్లు పెట్టి రోగులకు వైద్యం అందిస్తున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు ఎందుకు వెళ్ళట్లేదా ఎందుకు వెళ్లడం లేరని ఎదురు ప్రశ్న ఎదురైతుంది.

బాలానగర్ మండలం జాతీయ రహదారిపై ఉండటంతో రోగులకు త్వరగా చికిత్స అందించడానికి జడ్చర్ల ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి చెరువుతో 30 పడకల అస్పత్రిని ఐదు కోట్లతో బిల్డింగ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ఉండగా ఏర్పాటు చేశారు. ఎన్నికలు రావడంతో లక్ష్మారెడ్డి బాలానగర్ మండలం జాతీయ రహదారిపై ఉంది. ఇటు రైల్వే స్టేషన్ అటు రహదారి ఉంటుంది తరచూ ప్రమాదాలు జరుగుతుంటాయి బాలానగర్లో 30 పడకల ఆసుపత్రి నిర్మిస్తే ప్రజలకు సౌకర్యంగా ఉంటుందని తెలిపారు. 30 పడకల ఆసుపత్రిని ప్రారంభించలేకపోయారు

నేడు ధర్నాను విజయవంతం చేయండి



నవతెలంగాణ- మహబూబ్ నగర్

పట్టణంలోని ప్రజా సమస్యలు పరిష్కరించాలని సోమవారం ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా చేస్తున్నట్లు ప్రజాసంఘాల నాయకులు తెలిపారు. ఆదివారం పట్టణంలో సీఐటీయూ, కేవీపీఎస్ , డివైఎఫ్ఐ,సంఘాల ఆధ్వర్యంలో బండ్ల గిరి, కిషన్ నగర్ కాలనీలో సర్వేలు నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరద గాలెన్న, కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య, సీఐటీయూ టౌన్ నాయకులు జి రాజ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యలను గాలికి వదిలేసిందన్నారు. కేంద్రంలో వర్షం వస్తే ఆ వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చే ప్రమాదాలు ఉన్నాయన్నారు. అధికారులు, మంత్రులు ఉండి స్పందించకపోవడం చాలా సిగ్గుచేటన్నారు. రేపు ఎమ్మార్వో ఆఫీస్ ముందు జరిగే ధర్నాలో మహబూబ్‌నగర్ టౌన్, జిల్లా వ్యాప్తంగా సర్వేలు నిర్వహిస్తున్నామన్నారు. సర్వేలలో అనేక సమస్యలు వెలువడ్డాయన్నారు. రేషన్ కార్డులు,డబల్ బెడ్ రూములు ఇండ్లు, పెన్షన్లు, ఇంటి స్థలం ఉన్నవాళ్లకు ఇంటి నిర్మాణం కోసం మూడు లక్షల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ పట్టణ కార్యదర్శి ఆదివిష్ణు, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ భాను ప్రసాద్ , మహిళా సంఘం నాయకురాలు సంగీత ,తదితరులు పాల్గొన్నారు.

గ్రామపంచాయతీ కార్మికులు సమ్మెబాట



నవతెలంగాణ- మహబూబ్ నగర్

ఆదివారం రోజు తెలంగాణ గ్రామపంచాయతీ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ,జేఏసీ ఆధ్వర్యంలో కోయిలకొండ మండలంలోని పలు గ్రామాలలో సర్పంచులకు సెక్రటరీలకు సమ్మె నోటీసు అందజేశారు జేఏసీ నాయకులు సుతారి తిరుమలయ్య , జెఏసి మండల కన్వీనర్ మాణిక్యం , తదితరులు ధమాయపల్లి, గార్లపాడు ,అభంగపట్నం, చంద్రస్పల్లి ,కాజీపూర్ ,కొత్తపల్లి పోతనపల్లి ,నల్లవెల్లి, బూరుగుపల్లి లింగుపల్లి పారుపల్లి ,మల్కాపూర్, రాంపూర్ ,తదితర గ్రామాల్లో ఆదివారం రోజు సర్పంచ్లకు సెక్రటరీలకు సమ్మె నోటీసులు అందజేశారు ఈ సందర్భంగా మండల జేఏసీ కన్వీనర్ తిరుమలయ్య కోకన్వీనర్ మాణిక్యములు గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలని, కనీస వేతనాలు అమలు పరచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, జీవో 51 సవరించి, పాత కేటగిరీలు అన్నింటిని పునరుద్ధరించాలని, విధి నిర్వహణలో ప్రమాదం జరిగి మరణించిన కుటుంబాలకు 10 లక్షల ఎక్స్గ్రేషియా చెల్లించాలని, 10 లక్షల ప్రమాద బీమా చేయాలని,%జూతీష% నిర్ణయించిన మినిమం బేసిక్ 19000 వేతనంగా చెల్లించి, కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని గ్రామ పంచాయతీ వర్కర్లకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించి ట్రెజరీల ద్వారా వేతనాలు చెల్లించాలని ,పిఎఫ్ ,ఈఎస్ఐ గ్రాడ్యుటీ, సౌకర్యాలు కల్పించాలని ,ఎనిమిది గంటల పనిని అమలుపరచాలని వారాంతపు సెలవులు,పండుగ అత్యవసర ససెలవులు ఇవ్వాలని, కేంద్రం తీసుకొచ్చిన లేబర్ కోడ్లను రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు జులై 6 నుండి జరిగే సమ్మెను జయప్రదం చేయాలని వారు కార్మికులకు ప్రజాప్రతినిలకు ప్రజలకు విజ్ఞప్తి చేశారు





బిఆర్ఎస్ ఇన్సూరెన్స్ అందజేత..

నవతెలంగాణ- ఆత్మకూర్

అమరచింత మండల పరిధిలోని కృష్ణం పల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ కార్యకర్త రాములు గత కొద్ది రోజుల క్రితం ప్రమాదవశాత్తు చనిపోవడం జరిగింది .వారికి బిఆర్ఎస్ పార్టీ సభ్యత్వం ఉండటంతో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి కార్యకర్త కుటుంబానికి ఉండాలని ప్రత్యేక చెరువు తీసుకొని పార్టీ ఇన్సూరెన్స్ ద్వారా రెండు లక్షల రూపాయలు మంజూరు చేయించారు. చెక్కును ఆదివారం మక్తల్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం నందు వారి కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అందజేశారు . కార్యక్రమంలో కృష్ణంపల్లి, గ్రామ బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ట్రాన్స్‌ఫార్మర్ కు కంచె ఏర్పాటు చేయాలి

- విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ కు తగిలి మేక మృతి

నవతెలంగాణ -ఆత్మకూరు



ఆత్మకూరు మండల పరిధిలోని పినెంచర్ల గ్రామంలో ఆదివారం సాయంత్రం ఆంజనేయ స్వామి గుడి దగ్గర ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కి గొల్ల బుచ్చన్నకు చెందిన మేక తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. కావున పినెంచెర్ల లోని ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయాలని గ్రామస్తులు కోరారు.

రైతుబంధుకు దరఖాస్తు చేసుకోండి

నవతెలంగాణ - వీపనగండ్ల



ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు సాయం కోసం రైతులు దరఖాస్తు చేసుకో వాలని ఏ ఈ ఓ శివ అన్నారు. ఈనెల 16 వరకు నూతన పట్టాదారు పుస్తకం పొందిన ప్రతి రైతు ప్రభుత్వం అందిస్తున్న రైతుబంధు కోసం దరఖాస్తు చేసుకోవాలని కోరారు. మండలంలోని గోపాల్దిన్నె , గోవర్ధనగిరి గ్రామాల క్లస్టర్ పరిధిలో ఉన్న రైతులు గోపాల్ దీన్నే గ్రామంలోని రైతు వేదిక దగ్గర కి వచ్చి దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు.

కొత్తకోటలో కరాటే బెల్టు గ్రేడింగ్ టెస్ట్ లో విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-కొత్తకోట

కొత్తకోట పట్టణంలోని బాలికల ఉన్నంత పాఠశాల ఆవరణలో గాడ్స్ ఆన్ వారియర్స్ చోటు ఖాన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన కరాటే బెల్ట్ గ్రేడింగ్ టెస్ట్ నిర్వహించారు. . ఈ టెస్టుకు దాదాపు 30 మంది విద్యార్థి విద్యార్థులు పాల్గొని చక్కటి ప్రతిభ చూపిన విద్యార్థులు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. వీరిలో ఎల్లో బెల్ట్ విక్కీ, మైత్రి, కార్తికేయ, ఆదిత్య అభిజిత్, వల్లభ, ఆరెంజ్ బెల్ట్ పి శివ, ఎస్ శ్రీనిధి, ఎస్ సిద్ధార్థ, లక్ష్మీ కాంత్ రెడ్డి, నవనిత, యోగేశ్వరి, హర్షిత్ కుమార్, గ్రీన్ బెల్ట్ వెంకట్, విశ్వతేజ, సాయి చరణ్, కార్తీక్ కుమార్, జి అనిరుద్, సమీనా బేగం,ఎండి మహమూద్, డి శ్రీకర్, బ్లూ బెల్ట్ ఏకాంబరి, సురేంద్ర, అరవిందు, భాను ప్రకాష్ యాదవ్, వెంకటేశ్వర్ రెడ్డి, మెరూన్ బెల్ట్ ఏ రిషిత లు బెల్ట్ సర్టిఫికెట్ సాధించారు. ఈ విద్యార్థులు ఫండమెంటల్ బేసిక్స్ కిక్స్ మరో విన్ను విభాగాలలో చక్కటి ప్రతిభ కనబరిచారని వారికి బెల్టు సర్టిఫికెట్ అందించారని క్లబ్ ఫౌండర్ అబ్దుల్ నబీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల విద్యార్థి విద్యార్థినులు ఎంత ఆరోగ్యంగా చురుగ్గా ఉంటారని, కరాటే ఇప్పుడు స్పోర్ట్స్ కోటాలో ఉన్నందువలన చాలా ప్రాధాన్యత కూడినదని పై చదువులకు ప్రభుత్వ ఉద్యోగాలలో 2 నుంచి 5 పర్సెంట్ రిజర్వేషన్ ఉంటుందన్నారు. దీనివలన విద్యార్థులకు ఎంతో మేలు కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమం డిప్యూటీ ఫౌండర్స్ జాఫర్, సాదిక్, జి హరీష్ యాదవ్, సీనియర్ కరాటే మాస్టర్స్ మంజునాథ్, బి కురుమూర్తి, పవన్ తేజ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసంక్షేమమే కాంగ్రెస్ పార్టీ ఏజెండా

- కాంగ్రెస్ పార్టీ గ్రామ నూతన కమిటీల ఏర్పాటు
- మాజీ మంత్రి జి చిన్నారెడ్డి



నవతెలంగాణ- పెబ్బేరు

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ జెండా అని మాజీ మంత్రి చిన్నారెడ్డి అన్నారు. ఆదివారం పెబ్బేరు మండలంలోని మండలంలో బున్యదిపురం, కొత్తసుగురు,బుడిదపాడు,ఈర్లదిన్నె, పెంచకలపాడు, జనుపల్లి మునుగమనిదినే గ్రామాలలో పెబ్బేరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయవర్దన్ రెడ్డి ఆధ్వర్యంలో నూతన గ్రామ కమిటీలను ఏర్పాటు చేయగ ఇట్టి నూతన గ్రామ కమిటీలను మాజీ మంత్రివర్యులు ఏఐసీసీ కార్యదర్శి డాక్టర్ జి చిన్నారెడ్డి స్వయంగా పర్యవేక్షిస్తూ రేపు రాబోయే ఎన్నికలలో నూతన కమిటీ నాయకులు కృషి చేసి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని తెలిపారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోకి వచ్చిన వెంటనే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సొంత స్థలం ఉన్న కుటుంబాలకు 5 లక్షల రూపాయలు గృహ నిర్మాణం కోసం ఇంట్లో ఇద్దరు వృద్ధులకు పెన్షన్ ఇస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటసాగర్, మాజీ సర్పంచులు నరేందర్ సురేందర్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కోఆర్డినేటర్ చంద్రశేఖర్,ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షుడు రోహిత్, మండల యుత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజ్ కుమార్, అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు శివకుమార్, గోపాల్పేట కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లెల్ల ప్రవీణ్ రెడ్డి, మాజీ ఎంపిటిసి సభ్యులు బుచ్చన్న, హేమంత్ రెడ్డి, గంధం అంజి సోషల్ మీడియా కోఆర్డినేటర్ మిద్దె శ్రీకాంత్, గోవిందు, బుచ్చిబాబు, తదితరులు పాల్గొన్నారు.

నల్ల గుంతలో పడి బాలుడు మృతి

నవతెలంగాణ హన్వాడ

మండల కేంద్రంలో నల్లగుంతలో పడి బాలుడు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటుచేసుకుంది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం కొండ కృష్ణయ్య రజితల దంపతుల రెండు సంవత్సరాల కుమారుడు ప్రమాదవశాత్తు నల్ల గుంతలు పడి చనిపోయినట్లు తెలిపారు. తల్లిదండ్రులు చుట్టుపక్కల వెతకగా కనిపించకపోవడంతో నల్లగుంటలో శివమై తేలిన తమ కుమారుని చూసి కన్నీరు మున్నీరయ్యారు. కండ్ల ముందే కుమారుడు చనిపోవడంతో చుట్టుపక్కల విషాదఛాయలు నెలకొన్నాయి.

తూతూ మంత్రంగా అధికారుల సమీక్ష..?



నవతెలంగాణ- కల్వకుర్తి

స్థానిక ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ కేఎల్ఐ అధికారులతో తూతూ మంత్రంగా సమీక్షలు దొరుకుతూ చేతులు దులుపుకుంటున్నారన్న విమర్శలు వ్యక్తమవుతున్నాయి. జైపాల్ యాదవ్ ఎమ్మెల్యేగా ఎన్నికై దాదాపు నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా మిగిలిపోయాయి. ప్రధాన కాలువ మరమ్మత్తులు చేపట్టడం లేదు దీంతో వచ్చే కృష్ణా జలాల వల్ల రైతులకు ఎలాంటి లాభం లేకుండా పోయింది. అధికారులతో సమీక్ష నిర్వహించిన సమయంలో కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పనులు యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని రైతులకు సాగునీరందించాలని చెప్పి వెళ్లిపోవడం పరిపాటిగా మారింది. ప్యాకేజీ నెంబర్ 29, 156 వకిలోమీటర్ వద్ద తిమ్మరాశి పల్లి గ్రామ సమీపంలో కే ఎల్ ఐ ప్రధాన కాలువపై నిర్మించ తలపెట్టిన మేజర్ యూటీ వంతెన నిర్మాణ పనులు ఏడు సంవత్సరాల క్రితం ప్రారంభించారు. ఇప్పటికీ ఆ పనులు పూర్తి చేయలేదంటే ఎమ్మెల్యే ఆదేశాలను అధికారులు ఏ మేరకు పాటిస్తున్నారు అర్థమవుతుంది. ఈ

- ఏడేళ్ల క్రితం ప్రారంభించిన వంతెన
- నిర్మాణ పనులు నేటికి పూర్తి కాలేదు

వంతెన నిర్మాణం చేపట్టకపోవడం వల్ల వర్షపు నీరు ఈ కాలువలో ప్రవహించి వెల్దండ, వంగూరు మండలాలలో ప్రధాన కాలువలు తెగిపోయి రైతులు పెద్ద మొత్తంలో పంటలు నష్టపోయారు. కేఎల్ఐ ప్రధాన కాల్వలలో కృష్ణా జలాలు నిలిచిపోయి దాదాపు రెండు నెలలు కావస్తున్నా ఇప్పటివరకు మరమ్మత్తు పనులు చేపట్టడం లేదు.

-డిస్ట్రిబ్యూటర్ కెనాల్స్ చూసేత్తని అధికారులు..

కేఎల్ఐ ప్రధాన కాల్వల నుంచి రైతుల పొలాలకు సాగునీరు అందించేందుకు డిస్ట్రిబ్యూటర్ కెనాల్సి చేపట్టాల్సి ఉన్నప్పటికీ ఇప్పటివరకు ఎక్కడ కూడా ఈ డిస్ట్రిబ్యూటర్ కెనాల్ పనులు ముందుకు సాగలేదు.ఈ విషయంపై వివిధ గ్రామాల రైతులు అధికారులను ప్రజాప్రతినిధులను ప్రశ్నించినప్పటికీ ఇప్పటివరకు అతిగతి లేదు. ఇక్కడ పనులు సక్రమంగా చేపట్టకపోవడం వల్ల నాగర్‌కర్నూల్ ప్రాంతంలో కేఎల్ఐ కాల్వలపై మినీ ఎత్తిపోతల పథకాలు చేపట్టడం వల్ల ఈ ప్రాంత రైతాంగానికి తీరని నష్టం ఏర్పడే అవకాశం ఉందని రైతులు అభిప్రాయపడుతున్నారు. కల్వకుర్తి నియోజకవర్గం లో 70 వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని స్థానిక ప్రజాప్రతినిధులు గొప్పలు చెబుతున్నారు తప్ప ఆచరణలో అమలు చేసి చూపడం లేదు.



కేఎల్ఐ ప్రధాన కాల్వ మరమ్మత్తులు వెంటనే చేపట్టాలి

కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ప్రధాన కాలువ మరమ్మత్తు పనులను అధికారులు వెంటనే చేపట్టాలి. తిమ్మరాశి పల్లి వద్ద వంతెన నిర్మాణం చేపట్టకపోవడం వల్ల కేఎల్ఐ కాల్వలోకి వర్షం నీరు ప్రవహించి ప్రధాన కాలువలు కొన్నిచోట్ల తెగిపో తున్నాయని ఈ విషయాన్ని అధికారులకు ఎన్నిసార్లు విన్నవించిన స్పందించడం లేదు. ప్రజా ప్రతినిధుల నిర్లక్ష్యం వల్లే ఈ ప్రాంత రైతాంగానికి తీరని నష్టం జరుగుతుంది.

గోవర్ధన్ రెడ్డి, రైతు సేవా సమితి అధ్యక్షులు



బీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి : మంత్రి



నవ తెలంగాణ- పెబ్బేరు

టీఆర్ఎస్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలంగాణ ప్రజలకు తెలిసిపోయింది అని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాదులోని మంత్రుల సముదాయంలో పెబ్బేరు శ్రీరంగాపురం మండలాలకు చెందిన వివిధ పార్టీల నుండి వందమంది టిఆర్ఎస్ లో మంత్రి నిరంజన్ రెడ్డి సమక్షంలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ 60 ఏండ్లలో తెలంగాణ ఎంతో నష్టపోయింది అనిసాగునీరు, తాగునీరు, విద్య, వైద్యం, ఉపాధి, కరంటు అన్నింటినీ సమైక్య పాలకులు తెలంగాణకు దూరం చేశారన్నారు.రెండు తరాలు పూర్తిగా నష్టపోగా కేసీఆర్ నాయకత్వంలో మూడోతరం చేసిన పోరాటంతో తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది అని అన్నారు.ముఖ్యమంత్రి కేసీఆర్ ముందుచూపు, పట్టుదల కారణంగా 60 ఏండ్లలో కోల్పోయినవి తొమ్మిదేళ్లలో దక్కించుకున్నాం అనిదేశంలోని మిగతా రాష్ట్రాలకన్నా అన్ని రంగాలలో అగ్రభాగాన నిలిచాం అన్నారు.తెలంగాణ పాలన, పథకాలను దేశం అనుసరిస్తున్నది అని ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి పార్టీలోకి వస్తున్నారని మంత్రి అన్నారు.పెబ్బేరు, శ్రీరంగాపూర్ మండలాల పరిధిలోని పాతపల్లి, పెబ్బేరు,శ్రీరంగాపూర్, అయ్యవారిపల్లి, రంగాపూర్, సూగూరు, తిప్పాయిపల్లి, గుమ్మడం, వెంకటాపూర్, బూడిదపాడు, చెలిమిల్లలకు చెందిన వివిధ పార్టీల నుండి 100 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరిక .. హైదరాబాద్ మంత్రుల నివాస సముదాయంలో కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, కార్యక్రమంలో ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి, బీఆర్ఎస్ నేత ఎద్దుల సాయినాథ్ తదితరులు ఉన్నారు.

27న చలో హైదరాబాద్



నవ తెలంగాణ- ఆత్మకూరు

అమ్మ చింత పట్టణంలో ఐఎఫ్టియు భవనంలో ఆదివారం మిషన్ భగీరథ కార్మికుల రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఎఫ్టియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే.సూర్యం మాట్లాడుతూ ఈనెల 27న చలో హైదరాబాద్ కార్యక్రమానికి కార్మికులు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వనపర్తి జిల్లా ఏఐటీయూసీ ప్రధాన కార్యదర్శి మోష ,ఐఎఫ్టియు నాయకులు ప్రసాద్ ,రాజు ,సామేలు ఏఐటీయూసీ నాయకులు శ్యాంసుందర్, ఎర్రన్న ,రఘు మిషన్ భగీరథ కార్మికులు పాల్గొన్నారు.

నిత్యవసర సరుకుల పంపిణీ



నవతెలంగాణ -ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని వాసవి నగర్ నందు ఆదివారం వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వారి ఆదేశానుసారం సూర్యోదయం నుండి సూర్యాస్తమయం సేవలలో భాగంగా శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవాలయం నందు రైతుబంధులో భాగంగా రైతులకు విత్తనాలు, క్రిమి సంహారిక మందులు ఉచితంగా అందివ్వడం జరుగుతొందన్నారు.ఇద్దరు సైనికుల భార్యలకు సన్మానించి చీరలు ఇవ్వడం, బీద ఆర్యవైశ్యులకు నిత్యవసర సరుకులు చీరలు పంపిణీ చేశారు.అలాగే దేవాలయం నందు సిమెంట్ బెంచ్ ఏర్పాటు చేయడమైనది.కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ బి రాజేశ్వరరావు, కల్వ శ్రీనివాసులు, పి రమేష్ , రాముని నీలేష్, వాసవి క్లబ్ ప్రెసిడెంట్ సూరంపల్లి నవీన్, వనిత క్లబ్ సెక్రెటరీ ఎస్.వీణ, ఆర్యవైశ్య వనపర్తి జిల్లా అధ్యక్షులు కల్వ రాజయ్య, పట్టణ అధ్యక్షులు వి బాలకృష్ణ, మహిళా అధ్యక్షురాలు కే.పావని, ఆర్యవైశ్య సభ్యులు పాల్గొన్నారు.

కరెంటు కోసం ఆందోళన..



- అర్ధరాత్రి ఘరావ్..,
- ఉదయం దిద్దుబాటు చర్యలు.,

ఆత్మకూర్ : ఆత్మకూరు పట్టణంలో కరెంటు సక్రమంగా ఉండకపోవడంతో శనివారం రాత్రి 8 గంటల సమయంలో పట్టణంలో కరెంట్ పోయింది ,తొమ్మిది గంటలకు పట్టణ యువత ఫోన్ లో మెసేజ్లు పెట్టడం ప్రారంభించారు .ఎవరు స్పందించకపోవడంతో ఫోన్ లైట్లు, బ్యాటరీలతో పట్టణంలోని గాంధీ చౌక్ నందు నిరసన చేపట్టారు .అపుడు విద్యుత్ సిబ్బంది సమస్యను గుర్తించి దాదాపు 11 గంటలకు విద్యుత్తును పునరుద్ధ రించారు. ఈ సందర్భంగా సబ్ స్టేషన్ ముట్టడించిన పట్టణ యువకులు ఏఈ నరసింహులు గారితో ఘోరావ్ చేశారు అందుకు ఏఈ గారు మాట్లాడుతూ అమర్ చింత, ఆత్మకూరు మధ్య దాదాపు 200 స్తంభాలు ఉన్నాయని వాటి కిందనే తీగలు కింద చెట్లు ఉండడంతో గాలికి విరిగిపడడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని వాటిని నివారిస్తామని హామీ ఇచ్చారు. ఉదయం మున్సిపల్ వారి సహకారంతో విద్యుత్తు తీగలు వెళ్లే అటంగా కలిగిస్తున్న చెట్లను జెసిబి తో తొలగించారు. ఇదే సందర్భంలో ఆదివారం ఉదయం 11 గంటల ప్రాంతంలో గత కొన్ని రోజుల నుండి ఈ విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడం నిరసిస్తూ, విద్యుత్తు నిరంతరం సరఫరా చేయాలని, పట్టణానికి చెందిన యువకులు గాంధీ చౌక్ నందు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పట్టణంలోని భార్గవి నగర్ లో ఏ ఈ కార్యాలయానికి ముట్టడించి ఏఈ గారికి వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా ఈ నరసింహులు మాట్లాడుతూ విద్యుత్ సరఫరా సక్రమంగా సరఫరాకు తగినంత స్టాప్ లేదని అయినా నావంతు ప్రయత్నం చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పట్టణ యువకులు, ఖలీల్, అఫ్రోజ్, అశ్విని కుమార్, జుబేర్, మహేష్, సమ్మద్, నరసింహ, అనుదీప్, వశీమ్ ,జహీర్ ,భాషా ఇమ్రాన్ మరియు స్థానిక ఎస్సై నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవోదయ కు విద్యార్థులు ఎంపిక

నవతెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలోని లిటిల్ ఫ్లవర్ గురుకుల నవోదయ శిక్షణ కేంద్రం నందు శిక్షణ తీసుకొని ఇటీవల నిర్వహించిన పోటీలలో పరీక్షల్లో ప్రతిభ కనబరించారు. ఇద్దరు విద్యార్థులు లక్ష్మీ అరవింద్ రెడ్డి క్షేత్ర ఓపెన్ క్యాటగిరీలో సీట్లు సాధించినట్లు కోచింగ్ సెంటర్ నిర్వాహకులు మిర్జా అన్వర్ బేగ్,మిర్జా అక్తర్ బేగ్, ఒక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

సర్వర్ సమస్యతో సతమతం ?

- సహాయం.. ధృవపత్రాలు అందలేదంటున్న లబ్ధిదారులు .
- సర్వర్ సమస్య అంటున్నా అధికారులు.



ఆత్మకూరు : ఆత్మకూర్ మండలం పట్టణ మండల పరిధిలోని వివిధ గ్రామాల ప్రజలు రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బీసీ బంధు 15 కులాల పనిముట్ల కోసం లక్ష రూపాయల ఆర్థిక సహాయం నిమిత్తం దరఖాస్తు చేసుకునేందుకుగాను ప్రభుత్వం "బీసీ బందు" ప్రవేశపెట్టబడింది. అయితే ఇట్టి సహాయానికి దరఖాస్తు చేసుకోవడానికి కులము, మరియు ఆదాయ ధ్రువీకరణ పత్రాలు అవసరం పడతాయి. అందుకోసం ప్రజలు ధ్రువీకరణ పత్రాల కోసం మీ సేవలు, తహసీల్దారుల చుట్టూ రద్దీగా కనిపించాయి. మగల వారం చివరి రోజు కావడంతో చాలామంది బీసీ లబ్ధిదారులు సర్టిఫికెట్ల కోసం ఎదురు చూశారు.చాలా మందికి ధృవపత్రాలు అందక పోవడంతో నిరాశ వ్యక్తపరిచారు .సహాయం నిమిత్తం ప్రవేశపెట్టే ఈ కార్యక్రమం బీసీలు దాదాపు సమాజంలో 60 శాతం ఉంటారు కావున సమయం ఎక్కువ పెట్టి ఉంటే ఎక్కువ మందికి అవకాశం ఉండేది, అలా తక్కువ సమయం పెట్టడంతో సరైన సమయానికి ధృవపత్రాలు అందకపోవడంతో సహా అందుకోవడానికి వెనుకబడ్డారు.

సర్వర్ సమస్యతో సతమతం

గత కొన్ని రోజుల నుంచి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టబడిన బీసీ బందు కోసం బీసీ లబ్దిదారుల దరఖాస్తులు సాధ్యమైనంత వరకు చేసాం ,సర్వర్ సమస్యతో రోజుకు కొన్ని దరఖాస్తులు అప్రూవల్ చేయవలసి వచ్చింది.

సింధుజ, తహసీల్దార్ ఆత్మకూరు.

ధ్రువపత్రాలు రాక దరఖాస్తు చేసుకోలేదు.

గత పది రోజుల క్రితం దరఖాస్తు చేసుకున్న సమయానికి సంబంధిత ధ్రువపత్రాలు రాక దరఖాస్తు చేసుకోలేదు. సమయం ఎక్కువ సమయం ఇచ్చింటే బాగుండేది.

గోవర్ధన్ చారి దేవరపల్లి.

కుల, ఆదాయ సర్టిఫికెట్ల కోసం బారులు

- మీ సేవ కేంద్రాల వద్ద గంటల తరబడి నిరీక్షణ
- తహసీల్దార్ ఆఫీసుల వద్ద కుప్పలు తెప్పలుగా దరఖాస్తులు

నవతెలంగాణ- జోగులాంబ గద్వాల

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన రూ.లక్ష సాయం ఎందరికందుతుందో ఏమో కానీ ఇప్పుడైతే దరఖాస్తుదారుల జేబు నుంచి సర్టిఫికెట్లు, జిరాక్సుల కోసం చేతిచమురు వదులుతోంది. ప్రభుత్వం నుంచి లబ్దిపొందాలనే ఆలోచనతో ఉన్న వారి అవసరాన్ని ఆసరాగా తీసుకున్న కొందరు దళారులు సర్టిఫికెట్లు ఇప్పిస్తామంటూ, వసూళ్లకు దిగుతున్నట్లు సమాచారం. చేతి, కులవృత్తులపై ఆధారపడి జీవనం సాగిస్తున్న బీసీలలోని 15 కులాలకు తొలివిడతలో అవకాశం కల్పించింది. ఆయా కులాలకు చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రాల కోసం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో మీసేవ కేంద్రాలు, తహసీల్దార్ ఆఫీసుల ఎదుట బారులు దీరుతున్నారు.

జిల్లా వ్యాప్తంగా కిటకిటలాడుతున్న మీ సేవ కేంద్రాలు

ప్రభుత్వం అమల్లోకి తెచ్చిన రూ.లక్ష సాయం పథకం కింద ముందుగా దరఖాస్తు చేసుకుంటే మనకే వస్తుందంటూ కొందరు ప్రచారం చేయడంతో ఆశావహులంతా ఒక్కసారిగా దరఖాస్తు చేసుకునేందుకు ముందుకొచ్చారు. దీంతో వారం రోజులు మీసేవ కేంద్రాలన్నీ కిటకిటలాడాయి.

అప్లికేషన్ ఫామ్ రాయదానికి రూ.10- రూ.30 వరకు వసూలు

నిరక్షరాస్యుల అమాయకత్వాన్ని ఆసరాగా తీసుకుని తహసీల్దార్ కార్యాలయాల కొందరు వివిధ రకాలైన అప్లికేషన్ పూర్తి చేసి నింపడానికి ఒక్కొక్కరి నుంచి రూ.10-30 వసూలు చేస్తున్నారు. కుల, ఆదాయం, ఓబీసి, రెసిడెన్సీ ఇలా అన్ని రకాల సర్టిఫికెట్ల కోసం దరకాస్తు కోవాలంటే ముందుగా అప్లికేషన్ ఫామ్ తీసుకోవాల్సి ఉంటుంది. నిరక్షరాస్యులు ఫామ్ ఫిలప్ చేయడానికి రాకపోవడంతో ఒక్కో ఫామ్ నింపడానికి.. రూ.30 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం.

జాప్యం లేకుండా జారీ చేయాలి

గద్వాల్ అలంపూర్ నియోజకవర్గాలలో ఎక్కువ శాతం బిసి కుల వారు కలిగి ఉన్నారు, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేశారు. ఆ సర్టిఫికెట్లను జాప్యం లేకుండా జారీ చేయాలి. రూ.లక్ష సాయం పథకం కోసం లబ్దిదారులు సర్టిఫికెట్ల కోసం ఇబ్బంది పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టి సకాలంలో అందించాలని లబ్ధిదారులు కోరారు.

స్వతంత్ర జర్నలిస్ట్ తులసి చందు కు రక్షణ కల్పించాలి

నవతెలంగాణ- వీపనగండ్ల

స్వతంత్ర జర్నలిస్ట్ తులసి ఇచ్చేందుకు రక్షణ కల్పించాలని కేవీపీఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులు మురళి, శరత్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు స్వతంత్ర జర్నలిస్ట్ తులసి చందు పై మతోన్మాదుల బెదిరింపులను ఖండించాలన్నారు. మతోన్మాదం మనువాద ఆగడాలు అరాచకాలను ప్రశ్నిస్తూ దేశంలో శాంతి మతసామరస్యాలను పెంపొందించాలని దృఢ సంకల్పంతో అనేక సామాజిక మాధ్యమాలలో విశ్లేషణలు చేస్తున్న ఆమెపై బెదిరింపులకు పాల్పడటం ప్రజాస్వామిక హక్కులు కాలరాయడమే అని అన్నారు చంపుతామని బెదిరింపులకు పాల్పడడం ఆటవిక చర్య అన్నారు గతంలో ప్రశ్నించిన గౌరీ లంకేశ్వర్, కల్బురి పన్సారే , దబోల్కర్ లను హతమార్చిన ఈ మతోన్మాద గుండాలు ఇప్పుడు తులసి చందును హత్య చేస్తామంటూ బెదిరిస్తున్నారని ఆరోపించారు రాష్ట్ర ప్రభుత్వం తులసి చెందుకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు ఆమెకు ఏ ప్రాణ హాని జరిగినా రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్ ,బిజెపి నేతలు బాధ్యత వహించాల్సి ఉంటుందని పేర్కొన్నారు ప్రభుత్వము ఒక భావి యువ మేధావిని విశ్లేషకురాలి కి పూర్తిస్థాయి రక్షణ కల్పించి రక్షించుకోవాలన్నారు తన భావ వ్యక్తీకరణను అడ్డుకోవడం రాజ్యాంగ ప్రజాస్వామిక హక్కులను కాలరాయడమేనని చెప్పారు తులసిచ్చేందుకు కెవిపిఎస్ పూర్తిగా అండగా నిలుస్తుంది అన్నారు బెదిరింపులకు పాల్పడిన దుండగులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు ప్రజలు తులసించేందుకు సంఘీభావంగా నిలబడాలని కోరారు

నవతెలంగాణ
నాగర్‌కర్నూలు
3
సోమవారం 26 జూన్ 2023



ఎక్సైజ్ శాఖకు రూ. 63 లక్షల ఆదాయం

నవ తెలంగాణ -అచ్చంపేట



నాటు సారకు ఉపయోగించే నిషేధిత మత్తు పదార్థాలు సేకరిస్తూ పట్టుబడిన వాహనాలను వేలం వేయడం ద్వారా అచ్చంపేట ఎక్సైజ్ శాఖకు ఏడాదిన్నరలో రూ. 63 లక్షల ఆదాయం వచ్చింది. ఈ విషయంపై ఎక్సైజ్ ఎస్సై బాలరాజు తెలిపిన వివరాల ప్రకారం.. 2002 ఏడాదిలో రూట్‌వాచ్ నిర్వహిస్తుండగా నాటుసారా తరలిస్తూ, నల్లబెల్లం, పట్టిక ఇతర నిషేధిత మత్తు పదార్థాలు తరలిస్తూ 55 వాహనాలు పట్టుబడ్డాయి. ఈ వాహనాలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిర్గతంగా వేలంపాట నిర్వహించారు. వాటి ద్వారా రూ. 30 లక్షల 17367 రూపాయలు ఆదాయం వచ్చింది. అదేవిధంగా 2023 జనవరి నుంచి జూన్ 20 వరకు వివిధ గ్రామాల్లో రూటువాచ్ నిర్వహి స్తుండగా 36 వాహనాలు పట్టుకోవడం జరిగిందని తెలిపారు. ఈ వాహనాలు బహిర్గతంగా వేలం పాట నిర్వహించడంతో రూ. 33 లక్షల 25821 ఆదాయం వచ్చినట్టు ఎస్సై తెలిపారు. మొత్తంగా ఏడాదిన్నరలో రూ.63. 40 వేలు పట్టుబ డిన వాహనాల వేలం ద్వారా ఆదాయం వచ్చినట్టు తెలిపారు.

మహాసభల కరపత్రాల విడుదల



నవ తెలంగాణ - అచ్చంపేట రూరల్

జాతీయస్థాయిలో నూతన విద్యవిధానాన్ని అమలు చేయాలని కోరుతూ డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం డీటీఎఫ్ రాష్ట్ర ఐదో విద్యావైజ్ఞానిక రజతోత్సవ మహాసభల కరపత్రం అచ్చంపేటలోని అమరవీరుల స్తూపం వద్ద విడుదల చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి జే రామస్వామి మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న అశాస్త్రీయ విద్యావిధానాన్ని రద్దుచేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర మహాసభల ఉద్దేశం, రాష్ట్రంలో విద్యారంగ పరిస్థితులు, దేశంలో విద్యారంగం ఎదుర్కొంటున్న సవాళ్లను వివరంగా తెలిపారు. జిల్లా శాఖ, వివిధ ప్రజా సంఘాలు నాయకులు, పాలమూరు అధ్యయన వేదిక జిల్లా కన్వీనర్ ఎం నారాయణ, కుల నిర్మూలన పోరాటసమితి నాయకులు ఎం లక్ష్మీనారాయణ పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డీటీఎఫ్ బాధ్యులు యాదగిరిరావు, మోతిరామ్, ఉపాధ్యాయులు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

క్షతగాత్రులను పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నవ తెలంగాణ- కందనూలు

ప్రమాదవశాత్తు వంటగదిలో సిలిండర్ పైపు లీకేజ్ కారణంగా తాడూర్ మండలం చర్లతిరుమలాపూర్ గ్రామానికి చెందిన యాదగిరి గౌడ్, తిరుపతమ్మకు గాయాలైయ్యాయి. నాగర్ కర్నూల్ జిల్లా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ప్రధాన కార్యదర్శి అర్థం రవి ఆదివారం జిల్లా ఆస్పత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. వారితోపాటు మున్సిపాలిటీ అధ్యక్షుడు తిమ్మాజీపేట పాండు, తాడూరు మండల పార్టీ అధ్యక్షుడు ఐతోల్ లక్ష్మయ్య, చర్ల తిరుమలాపూర్ ఎంపీటీసీ లక్ష్మయ్య ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలి



నవతెలంగాణ- ఉప్పునుంతల

మండలంలోని లక్ష్మాపూర్, మామిళ్లపల్లి గ్రామాలను ఆది వారం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ తుమ్మ మహేష్ సందర్శించారు. ఈ సంద ర్భంగా కార్మికులనుద్దేశించి ఆయన మాట్లాడుతూ..గత నాలుగు సంవత్స రాలుగా జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని మెమో నెంబర్ 2022 ను రద్దు చేయాలని ప్రభుత్వానికి విన్నవించిన ఫలితం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీ పర్పస్ విధానాన్ని రద్దుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఐ డెంటీ కార్డులు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మున్సిపల్‌కార్మికుల మాదిరిగానే పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించి పర్మినెంట్‌చేయాలని లేదంటే వచ్చేనెల 6నుంచి సమ్మె చేయనున్నట్టు వారు తెలిపారు.

పూర్వవిద్యార్థుల ఆర్థిక సాయం



నవ తెలంగాణ -పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని వెన్నచర్లలోని హైస్కూల్లోతమతో పాటు 1997 - 1998బ్యాచ్ స్టూడెంట్ అయిన నక్కలపల్లి గ్రామానికీ చెందిన దారా ఈశ్వరయ్య పేరాలసిస్‌తో కాలు చేయి పోయి బాధపడుతున్న విషయం తెలిసిన పూర్వ విద్యార్థులైన కోమ్మూరు సుధాకర్ రెడ్డి, కొమ్మూరి భాస్కర్ రెడ్డి, మొట్టె కురుమయ్య, వెన్నచర్ల గ్రామానికి చెందిన జి రాజు, సలేశ్వరం, చంద్రశేఖర్‌రెడ్డి, బి రాజు, ఆంజనేయులు, ప్రవీణ్ ఆదివారం నక్కలపల్లి గ్రామానికి వెళ్లి పూర్వ విద్యార్థి అయిన దార ఈశ్వర్ కుటుంబాన్ని పరామర్శించి రూ. 13వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఉదారతను చాటుకున్నారు. తమతోపాటు చదువుకొని జ్ఞాపకం ఉంచుకొని తన ఆర్థిక పరిస్థితి అర్థం చేసుకొని రూ.13 వేలు ఆర్థికసాయం అందజేసిన మిత్రులకు ఈశ్వర్, కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

చిన్నారిని దీవించిన బీఆర్ఎస్ నాయకులు

కోడేరు: మండల కేంద్రంలోని వడ్డే ఆంజనేయులు ఆహ్వానం మేరకు పుష్పాలంకరణ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షుడు శ్రీశైలం, హైస్కూల్ చైర్మన్ శేఖర్, బాల్‌నాగయ్య, మల్లికార్జున్, కొమిరె రాజు, కోమిరే రాము, సానంద్, ధర్మయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

షాదిఖాన నిర్మాణానికి నిధులు మంజూరు

నవతెలంగాణ -కందనూలు

పట్టణంలో ముస్లిం మైనార్టీ ప్రజలకు కొత్తగా ఈద్గా, షాదిఖాన నిర్మాణం కోసం రూ. 3కోట్ల 50 లక్షలు మంజూరుచేసిన సీఎం కేసీఆర్, ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డికి నియోజకవర్గ ముస్లిం మైనార్టీ తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గత 9ఏళ్లుగా నియోజకవర్గంలో ఈద్గా నిర్మాణానికి 3 ఎకరాల స్థలాన్ని మంజూరు చేయించి, ఎన్నో గ్రామాలకు ఈద్గాలు, స్మశాన వాటికలకు కాంపౌండ్‌వాల్స్, లైటింగ్, పీర్ల చావిడిలు, దర్గాల, అభివృద్ధికి పూర్తి సహకారం అందజేస్తున్న ఎమ్మెల్యే మర్రికి ముస్లిం మైనార్టీలు ఎల్లప్పుడూ అండగా ఉంటామని హర్షం వ్యక్తం చేశారు.

మనోహర్ రావుకు దళితరత్న అవార్డు

నవతెలంగాణ - ఊరుకొండ

తెలంగాణ ప్రభుత్వం తలపెట్టిన బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా దళితరత్న అవార్డును మండల కేంద్రానికి చెందిన మనోహర్ రావు అందుకున్నారు. ఆదివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ స్ఫూర్తి భవన్‌లో అందుకున్నట్లు తెలిపారు. దళిత రత్న అవార్డు తనకు రావడం ఆనందంగా ఉందని, దళిత రత్న అవార్డు రావడానికి సహకరించిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాతీయ మాలల ఐక్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు కరణం కిషన్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుధీర్, కంచమి లక్ష్మణ్, గడ్డం శ్రీనివాస్, రచయిత లింగస్వామి, సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుమర్ల నిరంజన్, ఉద్యోగాల సంఘం మహబూబ్నగర్ జిల్లా అధ్యక్షుడు రమాకాంత్, జాతీయ మాలల ఐక్యవేదిక జిల్లా ఇంచార్జ్ దళిత రత్న అవార్డు గ్రహీత పట్నం బంగారు, జిల్లా ప్రధాన కార్యదర్శి కిరణ్ కుమార్, సామాజిక కార్యకర్త అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ హయాంలోనే సంక్షేమ పథకాలు

- ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి
- పార్టీలో చేరిన 60 మంది కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ- తెలకపల్లి

సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఏర్పాటుచేసిన పేదలకు సంక్షేమ పథ కాలు, పల్లెల ప్రగతి సాధ్యమవుతుం దని ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి అన్నారు. ఆదివారం మండల పరిధిలోని బొప్పల్లి గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యేకు ప్రజలు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ బిచ్చలు, సీనియర్ నాయకులు కొండలరావు, సురేందర్రావు, నాగు లరావు ఆధ్వర్యంలో 60 మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పథకాలతో పల్లెలు అభివృద్ధి చెందుతున్నాయని గ్రామాల్లో మౌళిక సదుపాయాలు ఏర్పాటు అవుతున్నాయన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సహకారాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా ఎదగాలని కోరారు. ఇటీవల విద్యుత్ ప్రమాదానికి గురైన బాధిత కుటుంబానికి రూ. 5 లక్షలు సీఎం సహాయ నిధిచెక్కును ఎమ్మెల్యే అందజే శారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొమ్ముమధు, జిల్లా గ్రంథాలయ చైర్మన్ మాధవరం హన్మంతరావు, రైతుబంధు మండల అధ్యక్షుడు జి మాధవరెడ్డి, మండల పార్టీ ప్రధాన కార్య దర్శి కోట్ల శ్రీనివాసులు, గ్రామ సర్పంచ్ చింతపరుశురాములు, ఎంపీటీసీలు, గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ నాయకులు మహిళలు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్ల స్థలాలు పంపిణీ చేయాలి



వంగూరులో..



పెంట్లవెల్లిలో..

- సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు

నవ తెలంగాణ -వంగూరు

డిండి చింతపల్లిలో 1997లో పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చి నేడు ప్రభుత్వం గుంజుకోవడం దారుణమని పేదల పక్షాన నిలబడిన సీపీఎం కార్యకర్తలను అర్ధరాత్రి అరెస్టులు చేయడం దుర్మార్గమని సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు డిమాండ్ చేశారు. ఆదివారం పేదలు గ్రామంలో పేదలకు పంపిణీ చేసిన స్థలాలలో గుడిసెలు వేసుకుంటే పోలీసులు గుడిసెలను కూల్చివేయడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు? ఆ స్థలాలను పేదలతోకలిసి పరిశీలించ డానికి వెళ్తున్న సీపీఎం నాయకులను గుడిసెలు వేసుకున్న పేదలను పోలీసులు అడ్డుకొని మహిళలని చూడకుండా భయాందోళనకు గురిచేసి అరెస్టులుచేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. హేయమైన చర్యగా భావించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి పర్వతాలు మాట్లాడుతూ.. 1997లో గ్రామంలో ఉన్న పేదలకు 11 ఎకరాల భూమిలో పట్టాలిచ్చారని వారి ఆర్థిక పరిస్థితి బాగాలేక ఇండ్లు నిర్మించుకోలేకపోయారని అటువంటి భూమిని నేటి పాల కులు ప్ర భుత్వ భూమి అని అందులో రైతు వేదిక, ఫంక్షన్‌హాల్ మసీదు లాంటివి నిర్మించడం అదేవిధం గా కొంత మంది పెత్తం దారులు చెప్పినట్లుగా అధికారులు వారికి వత్తాసు పలక డం సరైన పద్ధతి కాదన్నారు. కొంతమంది ఆక్రమించుకొని ఇల్లు కట్టుకోవడం జరిగిందని, ఆక్రమించుకుని ఇల్లు కట్టుకున్న వారిపై చర్యలు తీసుకోకుండా పేదవాళ్లను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఆవేదన వ్యక్తంచేశారు. తమకు పట్టాలు ఉన్న స్థలాలలోకి లబ్దిదారులు వెళితే అడ్డుకోవడం అరెస్టులు చేయ డం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. రెవెన్యూ అధికారులు దృష్టి సాధించి వెంటనే లబ్ధిదారులకు హద్దులు చూపించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు బి ఆంజనేయులు, జిల్లా నాయకులు బాలిరెడ్డి, బాలస్వామి, జగన్, పరశురాములు, అశోక్, మంత్రి వెంకటయ్య లక్ష్మయ్య, మణెమ్మ, లక్ష్మమ్మ, బాలఎల్లమ్మ, సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.

పెంట్లవెల్లి : మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి ఈశ్వర్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఇళ్ల స్థలాలు లేనటువంటి ప్ర జలు చాలామంది ఉన్నారని వారందరికీ ఇళ్ల స్థలాలిచ్చి ప్రభుత్వం వారిని ఆదుకోవాలన్నారు. ప్రభుత్వం ఇల్లు లేని వాళ్లకు స్థలం లేనటువంటి వారికి 58, 59 జీవో ప్రకారం ఇంటి స్థలం ఇచ్చి డబల్ బెడ్ రూమ్ ఇండ్లు నిర్మించి ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలను సమీకరించి ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామని ప్రభుత్వాన్ని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్, జిల్లా ఉపాధ్యక్షుడు ఎస్ హనుమంతు, లబ్ధిదారులు శ్రీనివాసులు, కృష్ణయ్య, మధుకర్, దేవమ్మ, సుజాత తదితరులు పాల్గొన్నారు.

పోడుహక్కు పత్రాల పంపిణీ వేగవంతం చేయాలి



నవతెలంగాణ- కొల్లాపూర్

ఓటు హక్కు పత్రాల పంపిణీ వేగవంతం చేయాలని తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు అశోక్ అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజన నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధ్యక్షతగా తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు పి గోవింద్‌నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 24 నుంచి 30 వరకు పోడు భూములకు హక్కు పత్రాలు పంపిణీ చేస్తామని ప్రకటించింది. పోడు సాగు దారులు ఎంతో ఆతృతతో ఎదురు చూసిన వారి ఆశలపై నీళ్లు చల్లేవిధంగా వ్యవహరించడం సరైందికాదన్నారు. పోడు భూముల పంపిణీ కార్యక్రమాన్ని కారణాలు చెప్పకుండా ప్రభుత్వం అర్ధంతరంగా ఆపడంపై పోడు సాగుదారుల్లో చాలా అనుమానాలు, ఆందోళన రేకెత్తి స్తున్న అన్నారు. పోడు భూముల పంపిణీ ప్రక్రియ సక్రమంగా లేదని, అటవీ హక్కుల చట్టాన్ని ఉల్లం ఘించేవిధంగా ఉన్నదని, పోడు హక్కుపత్రాలను సిద్ధం చేసిన వాటిని సైతం పునరు: పరిశీ లించాలని అటవీ శాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్జర్వే టర్ గిరిజన,రెవెన్యూ శాఖలతో పాటు జిల్లా అధికారులకు సర్క్యూలర్ జారీ చేయడంతోనే పోడు భూముల పంపిణీ ప్రక్రియ ఆగిపోయిందని, కొంతమంది ఉన్నతధికారులు తెలియజేస్తున్నారు. పోడు భూముల పంపిణీ కార్యక్రమాన్ని త్వరగా చేపట్టాలని లేకపోతే కేంద్ర ప్రభుత్వంతోపాటు పర్యావరణ ముసుగులో కొంతమంది నుంచి ఆటంకాలు వచ్చే ప్రమాదం ఉందన్నారు. ప్రభుత్వం కావాలనే ఎన్నికల దాకా ఇదేవిధంగా కాలయాపన చేస్తూ కొద్ది మందికి ఇచ్చి చేతులు దులుపుకోవాలని చూస్తున్నట్టు కనబడుతుందన్నారు. ఆట ంకాలు వస్తాయని రాష్ట్ర ప్రభుత్వానికి ముందే తెలిసిన వాటిని అధిగమించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఎన్నో సంవత్స రాలుగా పోరాడి సాధించుకున్న అటవీ హక్కుల గుర్తింపు చట్టం అమలులో భా గంగా రాష్ట్రంలో 11,50 లక్షల ఎకరాలపై పోడు భూములపై హక్కులు కల్పిస్తా మని సీఎం కేసీఆర్ అసెంబ్లీలో ప్రకటించారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు పూర్తయిన వెంటనే జూన్ 24నుంచి 30వంకు లబ్ధిదారులందరికీ హక్కు పత్రాలు ఇస్తా మని అధికారికంగా ప్రకటించి ఇలా అర్ధాంతరంగా ఆగిపోవడం దుర్మార్గమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం చిన్నచిన్న ఆటంకాలన్నిటినీ అధిగమించి తక్షణం పోడు భూము లకు హక్కు పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని యుద్ధ ప్రాతిపదికన చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం మండల నాయకులు భరత్‌నాయక్, గణేష్ నాయక్ నాయకులు మాత్య నాయక్, రాజునాయక్, గిరిజన మహిళ హనిమీ పాల్గొన్నారు.

పాడి కౌశిక్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

తిమ్మాజిపేట: మత్స్యకారుల జాతిని అత్యంత నీచంగా తిట్టిన పాడి కౌశిక్ రెడ్డిని ప్రభు త్వం వెంటనే ఎమ్మెల్సీ పదవీ నుంచి భర్త రఫ్ చేసి కేసు నమోదు చేసి చట్టప రమైన చర్యలు తీసుకోవాలని మండల ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మయ్య జిల్లా సొసైటీ డైరెక్టర్ ఆవుల ఈశ్వరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. ఆదివారం మండల కేంద్రంలో ముదిరాజులు హుజురాబాద్ ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టును కిడ్నాప్ చేయడమే కాకుండా మత్స్యకారుల జాతి వేల సంవత్సరాలుగా వాగుల్లో చెరువుల్లో నదుల్లో సముద్రాల ప్రాంతాల్లో తెగించి చేపల ను పట్టి ఆహారాన్ని ఈ సమాజానికి అందించిన జాతి అని అన్నారు. చెట్లను పెంచి పెద్ద చేసి ప్రాణాలకు తెగించి చెట్లు ఎక్కి కొనకొమ్మల్లో ఉన్న పండ్లను తెంచి సమాజానికి ఆహారంగా అందించిన జాతి తెలుగు మత్స్యకారుల జాతి అని తెలిపారు. ఈ తెలుగు జాతి సమాజానికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని వారు ఈ డిమాండ్ చేశారు. అనంతరం ముది రాజులు పాడి కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపి ర్యాలీ నిర్వహించి స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు కావలి లక్ష్మయ్య జిల్లా సొసైటీ డైరెక్టర్ ఆవుల ఈశ్వరయ్య, శ్రీనివాసులు, వెంకట్‌రాములు, మండల నాయకులు బాలరాజు, చింతకాయల, నాగయ్య, హనుమంతు, రమేష్, శ్రీను, కృష్ణయ్య, వెంకటయ్య పాల్గొన్నారు.



ప్రజా సంఘాల నాయకులను విడుదల చేయాలి

- కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్



నవతెలంగాణ -తెలకపల్లి

మండలంలోని డిండి చింతపల్లిలో ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలాలివ్వాలని గత 5రోజుల నుంచి న్యాయమైన గుడిసేల పోరాటం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులను అక్రమ అరెస్టులు చేయడం విడ్డురంగా ఉందని కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు నందిపేట భాస్కర్ విమర్శించారు. ఆదివారం మండల కేంద్రానికి చేరుకున్న వారు సమా వేశంలో మా ట్లా డుతూ.. పేదల తరపున న్యాయం అడుగుతే అరెస్టులు చేస్తారని అని వారు ప్రశ్నించారు? వెంటనే అరెస్టు చేసిన ప్రజా సంఘాల నాయకులను విడుదల చేయాలని డిమాండ్‌చేశారు. లేనిచో పెద్దఎత్తున కులసంఘాలు ప్రజాసంఘాలను కలుపుకొని పెద్దఎత్తున పోరాటాలు చేస్తామన్నారు. కేవీపీఎస్ నాయకులు హుస్సేన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

కోడేరు: వంగూరు మండల పరిధిలోని డిండి చింతపల్లిలో ప్రభుత్వ స్థలంలో ఇండ్లులేని పేదలు గుడిసెలు వేసుకుంటూ ఉంటే వారికి సహకరిస్తున్న ప్రజా సంఘాల నాయకులను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండిస్తున్నామని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పి నరసింహ అన్నారు. అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను పోలీసులు తక్షణమే విడుదల చేయాలనిడిమాండ్ చేశారు. పేదలు వేసుకుంటున్న గుడిసెలకు రక్షణ కల్పించాల్సిన పోలీసులు వారిని భయభ్రాంతులకు గురిచేయడం సరికాదని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి అక్కడ అర్హులైన వాళ్లందరికీ ఇండ్ల స్థలాలు పట్టాలు ఇచ్చి నిర్మాణం కోసం ఆర్థిక సాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాస్



నవ తెలంగాణ -కందనూలు

తెలంగాణ రాష్ట్రంలో అన్నిరంగాల్లో పనిచేస్తున్న హమాలీ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శ్రీనివాసులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన జనరల్ బాడీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రవ్యాప్తంగా 50లక్షల మంది హమాలీ కార్మికులు జీవిస్తున్న వారికి ఎలాంటి సంక్షేమ బోర్డు లేకపోవడం పాలకుల అసమర్ధపాలనకు నిదర్శనమన్నారు. 50 సంవత్సరాలు పైబడిన హమాలీలందరికీ నెలకు రూ. 6వేల పెన్షన్ ఇవ్వాలని వారికి ప్రభుత్వమే యూనిఫామ్ ఇవ్వాలని హమాలీలకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని, గుర్తింపుకార్డులు రెండుజతల యూనిఫాం ఇవ్వాలని 50 కేజీలకు మించిన బస్తాను నిషేధించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు వెంకటస్వామి, మోహన్, నరేష్, ధర్మ, తిరుపతి, మల్లేష్, రాధాకృష్ణ, వెంకటస్వామి, రామస్వామి పాల్గొన్నారు.

జగదీశ్వరరావుకే కాంగ్రెస్ టికెట్

- తాలూకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాల పీరు

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

కొల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ పార్టీ టికెట్ జనంమనిషి జగదీశ్వర్ రావుకే వస్తుందని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అధైర్య పడవద్దని తా లూకా మైనార్టీ సెల్ అధ్యక్షుడు బాలపీరు అన్నారు. ఆదివారం ఆయన నవతెలం గాణతో మాట్లాడుతూ.. నియోజక వర్గం లో కాంగ్రెస్ కష్టకాలంలో ఉన్న సంద ర్భంలో తామున్నామని ముందుకు వచ్చి పార్టీని గ్రామ గ్రామాన విస్తరించారని టీ పీసీసీ సభ్యులు చింతలపల్లి జగదీశ్వర్‌రావుకి కాంగ్రెస్ టికెట్ వస్తుందని ఆయన ధీమాను వ్యక్తం చేశారు. కాంగ్రెస్ విస్తరణకోసం నియోజ కవర్గంలోని మండలాలైన పెద్దకొత్తపల్లి, కోడేరు, కొల్లా పూర్, వీపనగండ్ల, పా న్గల్ గ్రామ గ్రామాన బూతు కమిటీలు ఏర్పాటుచేసి తాను ముందుండి నడు స్తూ కార్యకర్తను ఉత్తేజ పరుస్తూ ముందుకు సాగిన ఏకైక వ్యక్తి చింతలపల్లి జగదీశ్వర్‌రావు, కొల్లాపూర్‌లో రేవంత్‌రెడ్డి సభను విజయవంతం చేసిన వ్యక్తి చింతలపల్లి జగదీశ్వరరావు అని వీటిని అన్నింటిని టీపీసీసీ అధ్యక్షుడు రేవం త్ రెడ్డి గమనిస్తున్నారని, కాంగ్రెస్ హైకమాండ్ కష్టపడి పనిచేసిన వారికే పా ర్టీ టికెట్ ఇస్తుందని కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, ఏలాంటి ముంద స్తునిర్ణయాలు తీసుకో రాదని ఆయన కోరారు.

రూ .5 లక్షల బీమా చెక్కు అందజేత



నవ తెలంగాణ -వెల్దండ

మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన గీతా కార్మికుడు కేశమోని యాదయ్య ఇటీవల తాటి చెట్టు పైనుండి కిందపడి మృతి చెందాడు. మృతి చెందిన యాదయ్య కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మంజూరైన గీత కార్మిక భీమా పథకం కింద రూ .5 లక్షల చెక్కును కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ ఆదివారం బాధితుడి భార్య యాదమ్మకు అందజేశారు. ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వం కార్మిక కర్షక వర్గాలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర సీఎం కేసీఆర్ అన్ని వర్గాల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడుతున్నారని ఎమ్మెల్యే కొనియాడారు. ప్రమాద బీమా పథకాలను తీసుకొచ్చి వారి కుటుం బాలకు బాసరగా నిలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కాలే వెంకటేష్, గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షులు రమేష్ , రవిగౌడ్, వార్డు సభ్యులు శేఖర్, గణేష్, నాయకులు విష్ణువర్ధన్‌రెడ్డి, తిరుపతయ్య మల్లేష్, శేఖర్ తదితరులున్నారు.

లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ



నవతెలంగాణ- కందనూలు

జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో అన్ని మండలాల లబ్దిదారులకు ఎస్సీ కార్పొరేషన్ నుంచి మంజూరైన 51 మందికి రూ.26 లక్షల రూపాయల చెక్కులను ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధితకుటుంబానికి పరామర్శ

ఉప్పునుంతల: మండల పరిధిలోని వెల్టూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ గుం డెమోని లింగమయ్య తండ్రి అచ్చన్న మృతిచెందారు. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు ఆదివారం గ్రామానికి వెళ్లి అంతిమయాత్రలో పాల్గొని మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుం బానికి పరామర్శించారు.

ఎల్‌వోసీ అందజేత



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని సర్వారెడ్డిపల్లి గ్రామానికి చెందిన వట్టికోటి హుసేనుకు సీఎం సహాయనిధి నుంచి మంజూరైనా రూ.1,50 వేల ఎల్‌వోసీని ఆదివారం సర్వారెడ్డి పల్లిగేట్ వద్ద బాధిత కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణారెడ్డి, పుల్లయ్యసత్యం, శ్రీపతిరావు, రాజారం గారావు, శ్రీను పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

తెలకపల్లి : గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి మల్టీపర్పస్ విధా నాన్ని రద్దుచేసి ఉద్యోగభద్రత కల్పించాలని పంచాయతీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తుమ్మ మహేష్ అన్నారు. ఆదివా రం మండల పరిధిలోని రాకొండ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులనుఉద్దేశించి ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులను పీఆర్సీలోకి తీసుకురావాలని వారికి గుర్తింపుకార్డు ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించి కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

- టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్



నారాయణపేటటౌన్ : సీపీఎస్‌ను రద్దు చేయాలని టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి కె.రవికుమార్ డిమాండ్ చేశారు.. ఆదివారం జిల్లా కేంద్రంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షులు కే. శివరాములు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి హాజరై మాట్లాడుతూప్రభుత్వం మన ఊరు.. మన బడి పథకంతో వస తులు కల్పించినప్పటికీ ఉపాధ్యాయుల కొరతను తీర్చేందుకు కృషి చేయడంలేదని,తక్షణమే ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు కల్పించి ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు శాపంగా మారిన సీపీఎస్ ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కరోనా తరువాత ప్రభుత్వ పాఠశాలల ప్రాధాన్యత గుర్తించిన తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో అధికంగా చేర్పిస్తున్నారన్నారు. రాష్ట్రంలో గత 8 సంవత్సరాలుగా బదిలీలు లేక ప్రభుత్వ విద్యా రంగం కుంటూ పడుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందడం లేదని అన్నారు. ప్రభుత్వ విద్యా రంగంలో డీఈఓ, డిప్యూటీ డీఈఓ ,గెజిటెడ్, ప్రధానోపాధ్యాయులు, సబ్జెక్ట్ టీచర్స్ లేక పాఠశాలల్లో పిల్లలకు నాణ్యమైన విద్య అందడం లేదని వాపోయారు. వెంటనే ఉపాధ్యాయుల బదిలీలు, పదోన్నతుల షెడ్యూల్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.విద్యారంగంలో అసమానతలకు కారణమయ్యే ఎన్ఈపీను రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మాజీ రాష్ట్ర కోశాధికారి ఎన్.కిష్టయ్య మాట్లాడుతూ ప్రభుత్వం ఉద్యోగుల ఆరోగ్య విషయంలో హెల్త్ కార్డ్స్ పనిచేసేలా చర్యలు తీసుకోవడానికి అన్ని సంఘాలతో సమావేశం ఏర్పాటు చేసి నిబంధనలు రూపొందించాలని డిమాండ్ చేశారు. ఎన్నికలకు ముందే దీనిపై స్పష్టత ఇవ్వాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జీతాలు సకాలంలో చెల్లించడానికి ఇబ్బందులు పడుతుందని, వేతనాలు ఒకటో తేదీనే చెల్లించాలని,పెండింగ్ బిల్లులను చెల్లించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం త్వరలో ఐక్య ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కే. బాలాజీ, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం.వే ణు గోపాల్, ఉపాధ్యక్షులు వెంకటస్వామి, జయశ్రీ, కోశాధికారి కే భీమయ్య, జిల్లా కమిటీ సభ్యులు నార్యానాయక్, వెంకటేష్, వివిధ మండలాల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పాల్గొన్నారు.

పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

- జిల్లా నాయకులు బాల్‌రామ్



నారాయణపేటటౌన్ : పేదలకు ఇల్లు- ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, సొంత స్థలం ఉన్నవారికి రాష్ట్ర ప్రభుత్వం రూ.5 లక్షలు, కేంద్ర ప్రభుత్వం రూ.10 లక్షలు మొత్తం రూ.15 లక్షలు ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం అందించాలని ప్రజా సంఘాల నాయకులు బాల్‌రామ్ డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రశేఖరరావు ఎంతో ఆర్భాటంగా ప్రకటించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం నారాయణపేట పట్టణం,నియోజకవర్గంలో ఏ ఒక్క రికీ అందివ్వలేదని విమర్శించారు. వికలాంగుల హక్కుల వేదిక జిల్లా అధ్య క్షులు కె. కాశప్ప మాట్లాడుతూ జులై 3న పేదలకు ఇండ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వా లని కోరుతూ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట నిర్వహించనున్న ధర్నాలో ప్రజలు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అనం తరం బీసీ కాలనీలో దరఖాస్తులను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పోషల్ కృష్ణ, వడ్డే సత్యప్ప శేఖర్, ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఎకరాకు నీరందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి
- పేస్ -1 నుంచి నీటిని విడుదల చేసిన ఎమ్మెల్యే

జోగులాంబ గద్వాల : ప్రతి ఎకరాకు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యం అని గద్వాల ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి అన్నారు. ఆదివారం గద్వాల నియోజకవర్గం ధరూర్ మండలం పరిధిలో గుడ్డం దొడ్డి గ్రామ సమీపంలో నెట్టెంపాడు ఎత్తిపోతల పథకం పేస్-1 నుంచి పంప్ హౌస్ ను స్విచ్ ఆన్ చేసి ఎమ్మెల్యే నీటిని విడుదల చేశారు. సీఎం కేసీఆర్ ఫోన్ చేసి ఎమ్మెల్యేనీ నీటిని విడుదల చేయాలని సూచించారు. అనంతరం గంగమ్మపూజ చేసి నీటిని ప్రారంభించారు. రిజర్వాయర్ నీటిని విడుదల రైతులకు ,కాలువలు చెరువులు ,కుంటలు, నీటి నింపడానికి రైతు లకు వ్యవసాయానికి నీళ్లు ఉపయోగించడానికి నీటిని విడు దల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలం గాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ సారథ్యంలో రైతు లకు వ్యవసాయానికి అన్నివిధాలుగా అండగా ఉంటూ సాగు నీరు, 24 ఉచిత కరెంటు, రైతు బంధు, రైతు బీమా, వంటి పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభివృద్ధికి అహర్నిశలు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా రైతులు పండించిన పంటలను కూడా ప్రభుత్వమే కొనుగోలు విధ ంగా వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. రైతుల సమస్యలు, వ్యవసాయంపై అవగాహన తెలుసు కోవడానికి రైతు వేదుకలు నిర్వహించినట్లు వివరించారు. ప్రస్తుతం వానకాలం కావడంతో రైతులు వ్యవసాయ పనులు సిద్ధం చేసుకునేందుకు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ముందు గానే ఈ సంవత్సరం నీటిని విడుదల చేస్తున్నట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వాలు రైతులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు. ఒకప్పుడు వ్యవసా యం అంటే దండగా అని అన్నవారు కేసీఆర్ పాలనలో వ్యవసాయం అంటేనే పండగ అని అంటున్నారని పేర్కొ న్నారు. సోమ వారం రైతులకు రైతుబంధు డబ్బులను జమ కానున్నట్లు తెలిపారు. రైతులు సమన్వయంతో నీటిని వినియో గించుకోవాలని అన్నారు.కార్యక్రమంలో ఎంపీపీ నజూ మున్నీసా బేగం ,జెడ్పీటీసీ పద్మా వెంకటేశ్వర్‌రెడ్డి, వైస్ ఎం పీపీ సుదర్శన్‌రెడ్డి, ధరూర్ మండల సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘు వర్ధన్‌రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





డిగ్రీ కళాశాల మంజూరుపై హర్షం



జోగులాంబ గద్వాల : మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలురు గురుకుల డిగ్రీ కాలేజీ ధరూర్ మండలకేంద్రంలో కేటాయించినందుకు ధరూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జోగులాంబ గద్వాల జిల్లాలో ధరూర్ మండలానికి మహాత్మ జ్యోతిరావు పూలే బీసీ బాలురు గురుకుల డిగ్రీ కాలేజీ ధరూర్ కేటాయించిన ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని ధరూర్ మండల ప్రజాప్రతినిధులు, నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి, పుష్పగుచ్చం, నోటు పుస్తకాలు అందించి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు రఘువర్ధన్ రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సర్వా రెడ్డి, చక్రధర్ రావు, విజయ్ రెడ్డి, యూత్ మండలం అధ్యక్షుడు పురుషోత్తం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమ సమాజ స్థాపనకు పాటుపడదాం

- పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు



నారాయణపేటటౌన్ : సమ సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షుడు పీ. రామకృష్ణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్.ఆజాద్ పిలుపు నిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని భగత్ సింగ్ భవన్ లో పీడీఎస్‌యూ జిల్లా ముఖ్య నాయకుల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పీడీ ఎస్ యూ జిల్లా అధ్యక్షులు సాయికుమార్ అధ్యక్షత వహించగా ముఖ్య వక్తులుగా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బీ.రాము ప్రారం భోపన్యాసం చేశారు. ఈ సంద ర్భంగా పీడీఎస్‌యూ రాష్ట్ర అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శి మాట్లా డుతూ నాలుగు గోడల మధ్య చదువుతో పాటు విద్యారం గంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని అన్నారు. సమాజంలో జరుగుతున్న అవినీతి, దోపిడీ, పీడన లేని సమాజాన్ని కాంక్షిస్తూ విద్యార్థులు చైతన్యం కావా లన్నారు. సమాజంలో అబద్దాన్ని కూడా నిజం అని నమ్మించే విధంగా బీజేపీ పాలన కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రశ్నించే గొంతుకలను నొక్కుతూ విద్యార్థులు, ఉపాధ్యా యులు, మేధావులు, హక్కుల నేతలపై ఉప చట్టం పెట్టి జైళ్లలో నిర్బంధిస్తు న్నారన్నారు. మతం, కులం పేరుతో దాడులు, హత్యలకు పాల్పడుతున్నారన్నారు. అనేక అప్రజా స్వామిక, విద్యార్థి వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా వాస్త వాలను తెలుసుకోవడం కోసం సత్యాన్ని అన్వేశించేందుకు విద్యార్థులు సమయాత్తం కావాలని పిలుపునిచ్చారు. విద్యార్థుల పోరాటాలు, త్యాగాలతో తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విచ్చలవిడిగా పుస్తకాలు, డ్రెస్ లు, బూట్లు, టై,బెల్టు తదితర పేర్లతో వేలాది రూపాయల ఫీజుల దోపిడీకి పాల్పడు తున్నార న్నారు. విద్యావ్యాపార కేంద్రాలుగా విద్యాసంస్థలు కొన సాగి స్తున్నారన్నారు. విద్యార్థుల ఆత్మహత్యల నిలయాలుగా మారిన కార్పొరేట్ విద్యాసంస్థల పై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విద్యాసంస్థలు ప్రారంభమైన జూనియర్ కళాశాలల్లో మౌలిక వసతులు తరగతి గదులు, మూత్రశాలలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఇప్పటివరకు విద్యార్థులకు పుస్తకాలు అందలేదని, వెంటనే సత్వరమే అందించాల న్నారు. ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనం పథకం హామీని అమలు చేయాలని, ప్రతి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటూ చేయాలని, అనుమతులు లేని ప్రైవేట్ జూనియర్ కళాశాలలపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ నియామకాల భర్తీ చేసి ప్రభుత్వ విద్యను పరిరక్షించాలని డిమాండ్ చేశారు. పీవైఎల్ రాష్ట్ర అధ్యక్షుడు కె. కాశీనాథ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్ చార్జీలు,కాస్మెటిక్ ఛార్జీలను పెంచాలని కోరారు. నారాయ ణపేట జిల్లా కేంద్రంలో పీజీ కళాశాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కళాశాలలో దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి హాస్టల్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా కేంద్ర ంలో బాలికల, బాలుర ఎస్సీ, బీసీ లకు కళాశాల హాస్టల్‌లను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్, జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, హనుమంతు,సంధ్య పాల్గొన్నారు.



ప్రభుత్వ పాఠశాలలో పఠనోత్సవం



జోగులాంబ గద్వాల : రాష్ట్ర విద్యాధికారులు, ఎస్సీఈఆర్టీ అధికారుల సూచనల మేరకు.. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల పఠన సామర్థ్యాన్ని పెంచడానికి జూన్ 26 నుంచి జులై 31 వరకు ప్రత్యేక పఠనోత్సవం నిర్వహించనున్నట్లు జిల్లా విద్యాధికారి మహమ్మద్ సిరాజుద్దీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఒకటో తరగతి నుంచి 10వ తరగతి విద్యార్థులకు ప్రత్యేకంగా ఓ పీరియడ్‌ను కేటాయించి కథల పుస్తకాలు, బాలసాహిత్యం చదివేలా ఏర్పాట్లు చేయాలని లేదా పాఠ్యాంశాలకు సంబంధించిన పఠనం చేయించాలని రోజ ఈ కార్యక్రమాన్ని విధిగా నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇతర సబ్జెక్టులు బోధించేటప్పుడు పఠనానికి ప్రాధాన్యత ఇవ్వాలని, రాష్ట్ర అధికారుల సూచనలు పాటించాలని మాదిరి పఠనం, భాగస్వామ్య పఠనం, వ్యక్తిగత పఠనం విద్యార్థులచే అభ్యసనం చేయించాలని జిల్లా విద్యా సమన్వయ అధికారి ఎస్తేరు రాణి తెలిపారు.

మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్‌కి ఘన సన్మానం



ధన్వాడ : మత్స్య పారిశ్రామిక సహకార సంఘం జిల్లా డైరెక్టర్ నీరటి నర్సిములు నాయుడును ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ,మత్స్యకారులు, ముదిరాజ్ సోదరులు ఆదివారం ధన్వాడ మండల కేంద్రంలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా మత్స్య పారిశ్రామిక సహకార సంఘం డైరెక్టర్ నీరటి నర్సిములు నాయుడు మాట్లాడుతూ త్వరలో కొత్త జిల్లా సంఘం రిజిస్ట్రేషన్ చేయించి జిల్లా సంఘం బలోపేతానికి కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ప్రభుత్వం ద్వార 50 సంవత్సరాలు నిండిన ప్రతి ముదిరాజ్, మత్స్యకారులకు పింఛన్, సాదారణ మరణనికి బీమా సదుపాయం ,డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు, యువతకు ఉపాధి కల్పించడానికి అన్ని జిల్లాల నాయకులతో కలిసి సమిష్టిగా కృషి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో ధన్వాడ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం నాయకులు సందబాల బాల్‌నర్సిములు ముదిరాజ్, కార్యదర్శి గుండ్లకుంట నర్సిములు , డైరెక్టర్లు వల్లే.ఆనంద్, నీరటి. అశోక్, మనెమ్మ, రాములమ్మ మాజీ అధ్యక్షులు వెంకటప్ప, నీరటి రామచంద్రయ్య, నీరటి నారాయణ , దోరోల్ల కృష్ణయ్య, నీరటి గోవింద్, నీరటి.రాఘవేందర్ నాయుడు, నీరటి.శ్రీనివాస్ నాయుడు, శ్రీనివాస్ చెట్టుకింది సాయులు, ములింటి రామా ంజనేయులు, ముత్యం రాములు,పీ. వెంకటేష్, సీపీఎం నాయకులు, వై.వెంకటేష్, నీరటి. హుషేనప్ప, రవి , సాయిబాబా, నీరటి శివకుమార్, గంజి. భాస్కర్, నీరటి బాబు ", నీరటి భీం షేన్ ,కృష్ణ, భగవంతు, పెద్ద కతలప్ప, వై.వెంకటప్ప, బాల్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు



జోగులాంబ గద్వాల : గద్వాల జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి అధ్వర్యంలో ర్యాల ంపాడు గ్రామం నూతన పునరావాస కేంద్రానికి సంబంధిన షిఫ్టింగ్‌చార్జ్ గ్రామస్తుల అకౌంట్లలో డబ్బులు జమజేసేవిధంగా కృషి చేసినందుకు గద్వాల బండ్ల కృష్ణమోహన్‌రెడ్డిని కలిసి శాలువా కప్పి పుష్పగుచ్చం అందించి సత్కరించారు.సీఎంకేసీఆర్,ఎమ్మెల్యేకు రుణపడి ఉంటామన్నారు. ఈ కార్యక్ర మంలో సర్పంచ్‌లు, మాజీ సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు గ్రామస్తులు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు,కార్యకర్తలు, యూత్‌సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మనోధైర్యాన్ని కోల్పోవద్దు..

- జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్



మల్దకల్ : మనోధైర్యాన్ని కోల్పోవద్దని నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు. నడిగడ్డ హక్కుల పోరాట సమితి నాయకులను గతవారం అర్ధరాత్రి సమయంలో అక్రమంగా అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించిన విషయం విధితమే. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల్లో అక్రమ అరెస్టైన వారి కుటుంబాలను నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్, జిల్లా కన్వీనర్ బుచ్చిబాబు పరమార్శించారు. ఈ సందర్భంగా నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా చైర్మన్ మాట్లాడుతూ మనోధైర్యాన్ని కోల్పోవద్దని.. మీకు అండగా నేనున్నా అని భరోసా ఇచ్చారు. మల్దకల్ మండలం ఉలిగేపల్లి గ్రామానికి చెందిన నేతన్న,బంగారు తిమ్మప్ప, భూపతి దాసరిపల్లి గ్రామానికి చెందిన సర్వేష్, చిన్న రాముడు,సర్వేష్,రమేష్ కె.టి.దొడ్డి మండలం పాగుంట గ్రామానికి చెందిన సామియేల్, స్వామి ధరూర్ మండలం వామన్ పల్లి గ్రామానికి చెందిన రంగస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నడిగడ్డ హక్కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి లవన్న, జిల్లా నాయకులు వెంకట్రాములు, పరుషరాముడు,అవనిశ్రీ ధరూర్ మండల అధ్యక్షుడు నెట్టెంపాడు గోవిందు, ఉపాధ్యక్షులు మునెప్ప, ఆంజనేయులు, కార్యదర్శి రాము, సహాయ కార్యదర్శి తిప్పన్న, మల్దకల్ మండల నాయకులు లక్ష్మన్న,గుండన్న, కృష్ణ,గోపాల్, కృష్ణ, కె.టి.దొడ్డి మండల నాయకులు భీమన్ గౌడ్, దస్తగిరి గౌడ్, ఎల్లేష్,ఏసన్న తదితరులు పాల్గొన్నారు.

కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలి



మరికల్ : కౌశిక్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీసీ ఐక్యవేదిక ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షుడు కుమ్మరి రాజు, ఉమ్మడి జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంగౌడ్ డిమాండ్ చేశారు. ఆదివారం బీసీ ఐక్య వేదిక నారాయణపేట నియోజకవర్గం ముఖ్య నాయకులు మరికల్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశానికి వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని బీసీ ముదిరాజులపై కౌషిక్‌రెడ్డి వ్యాఖ్యాలను ఖండించారు. వెంటనే కౌషిక్‌రెడ్డి ముదిరాజులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బీసీలను బీసీ వర్గాలను అసభ్య పదజాయాలతో దూషించిన ఎంతటి వారినైనా రాజకీయంగా ఓటు బ్యాంకు ద్వారా బుద్ధి చెప్తామని హెచ్చరించారు. బీసీ ఐక్యవేదిక ద్వారా గ్రామీణ క్షేత్రస్థాయిలో బీసీలను చైతన్యం చేయాలన్నారు. బీసీలకు లక్ష రూపాయల రుణ ఆర్థిక సహాయం విషయంలో బీసీ ప్రజలను ఆన్లైన్ అప్లికేషన్ పేరుతో వేలకోట్లు తెలంగాణ ప్రభుత్వం ఖాతాలో జమ చేసుకున్నదని ఈ సందర్భంగా గుర్తు చేశారు.ఈ విషయాన్ని ప్రజలు గమనించాలని , తెలంగాణ ప్రభుత్వం పథకాల పేరుతో ప్రజలను మభ్యపెట్టి 2023 ఎలక్షన్లో అధికారం దక్కించుకోవాలని ఆత్రుతతో ప్రభుత్వ పథకాలను ప్రవేశపెడుతుందని దానికి ప్రజలు తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నారు. బీసీలకు జనాభా దమాషా ప్రకారం.. బడ్జెట్ కేటాయించి ఆన్లైన్ అప్లికేషన్ ద్వారా కాకుండా బీసీలందరికీ రుణ సాహయం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ ఐక్య వేదిక నియోజకవర్గ నాయకులు నరేష్ యాదవ్ విష్ణువర్ధన్ రాఘవేందర్ , తిరుపతయ్య గౌడ్, రామాంజనేయులు , ఆంజనేయులు గౌడ్, బీసీఐకే వేదిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు



ధరూర్ : యూత్ మండల అధ్యక్షుడు చిట్టెం పురుషోత్తంరెడ్డి జన్మదినం సందర్భంగా ఆదివా రం గద్వాల జిల్లా కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాల యంలో ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి మిఠాయి తినిపించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్‌లో ఇలాంటి పుట్టిన రోజులు మరెన్నో జరుపు కోవాలని మన స్ఫూర్తిగా కోరు కుంటూ ఆ భగవంతుని ఆశీస్సు లతో నిండు నూరేళ్ళ, సుఖసంతోషాలతో జీవించాలని మన స్ఫూర్తిగా కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ సుదర్శన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నర్వమండలంలో భారీ వర్షం

- పొంగిపొర్లిన వాగులు



నర్వ : నారాయణపేటజిల్లా లోని నర్వ మండల కేంద్రంతో పాటు మండలంలోని రాయికోడ్, పాతర్చేడ్,రాజుపల్లి, లంకాల్,జక్కన్న పల్లి తదితర గ్రామాల్లో ఆదివారం సాయంత్రం 6.00 గంటలకు భారీ వర్షం కురిసింది. ఉదయం నుంచి సాధారణ వాతావరణంతో ఉండి ఒక్కసారిగా వాతావరణం చల్లబడి ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురియడంతో వాగులు వంపులతో పాటు గ్రామాల్లో కొన్ని ప్రాంతాల్లో డ్రైనేజీలు పొంగి పొర్లాయి. కొన్ని కాలనీలలో ప్రధాన కాల్వ నిండి రోడ్డుపైకి నీరు భారీగా చేరింది. అక్కడక్కడ రోడ్ల పైన భారీగా వర్షపు నీరు నిలిచింది. పొలాల దగ్గర ఉన్న కూలీలు వర్షం కురిసి రోడ్ల పైనకు చేరడంతో నడచి వెళ్లేందుకు ఇబ్బందులు పడ్డారు.